ADVERTISING
నేటి దర్శిని తెలుగు దిన పత్రిక లో ప్రకటనల కోసం సంప్రదించగలరు.
సెల్ : 94920 33365



# నేటి దర్శిని

WWW.NETIDARSHINI.COM

RNI NO: TGTEL/25/A0471

తెలుగు దిన పత్రిక

సత్య శోధనే మా లక్ష్యం...

రంగారెడ్డి మంగళవారం 14-04-2026 సంపుటి: 01 సంచిక : 298 వెల: 2 రూ పేజీలు :08 సంపాదకులు: కట్ట హిమ పావని

Ranga Reddy Tuesday 14-04-2026 Volume :01 Issue: 298 RS: 2 Pages:08 Editor : Katta HimaPavani





Contact Number 9059328777


## తెలంగాణలో దోస్త్ నోటిఫికేషన్ విడుదల

- వచ్చే విద్యాసంవత్సరానికి డిగ్రీ ప్రవేశాలు
- ఈనెల 15వ తేదీ నుంచి మే 7వ తేదీ వరకు తొలి విడత ప్రక్రియ
- అర్హులైన విద్యార్థులు రూ.200 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి




హైదరాబాద్, రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం 2026-27లో ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో సీట్ల భర్తీకి నిర్వహించే దోస్త్ నోటిఫికేషన్‌ను తెలంగాణ ఉన్నత విద్యామండలి విడుదల చేసింది. ఈనెల 15వ తేదీ నుంచి మే 7వ తేదీ వరకు తొలి విడతలో సీట్ల భర్తీ పక్రియ కొనసాగుతుంది. అర్హులైన విద్యార్థులు రూ.200 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి. ఏప్రిల్ 30వ తేదీ నుంచి మే 8వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. ఒక మే 14వ తేదీన తొలి దశ సీట్ల కేటాయింపు జరగనుంది. -మిగతా 2 లో

## మహిళా రిజర్వేషన్లతో పునర్విభజన లింక్

### ఇందులో బీజేపీ రాజకీయ కుట్ర దాగి ఉంది

- జనాభా లెక్కల అనంతరం మహిళా బిల్లు అని చెప్పారు
- ఆ మేరకే గతంలో బిల్లు పెట్టి..ఇప్పుడీ హడావిడి ఎందుకు?
- పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై అనుమానాలు ఉన్నాయి
- 2011 జనాభా లెక్కల ప్రకారం మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి
- జనాభా లెక్కల తరవాత నియోజకవర్గాల పునర్విభజనపై చర్చించాలి
- దక్షిణాదిని దెబ్బతీసే కుట్రలో భాగంగానే ఉత్తరాది సీట్ల పెంపు
- 50శాతం సీట్ల పెంపు ఏ ప్రాతిపదకనో ఎందుకు చెప్పడం లేదు
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం


హైదరాబాద్, ఏప్రిల్ 12 (నేటి దర్శిని)
మహిళారిజర్వేషన్లు, పునర్విభజనను కలపడంతో రాజకీయ కుట్ర ఉందని సిఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. 2026 జనాభా లెక్కల ప్రకారంమహిళారిజర్వేషన్లబిల్లు తీసుకువస్తే కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇవ్వడంతో పాటు కట్టుబడి ఉంటామని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. హిళలరాజకీయసాధికారితకు కాంగ్రెస్ మొదటి నుంచి కట్టుబడి ఉంది..నియోజకవర్గాల పునర్వభజనను ప్రధాని మోదీ రాజకీయ పావుగా ప్రమాదకరంగా వాడుకుంటున్నాడని ఆరోపించారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల అంశాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. -మిగతా 2 లో

పునర్విభజనను రాజకీయపావుగా వాడుకుంటున్న మోడీ




## టేబుల్ టాపర్‌ను వణికించిన సన్‌రైజర్స్

- ఉప్పల్‌లో కుప్పకూలిన రాజస్థాన్ రాయల్స్.
- రాజస్థాన్‌కు ఈ సీజన్‌లో తొలి ఓటమి రుచి చూపించిన సన్‌రైజర్స్.
- ఒకే ఓవర్లో మూడు వికెట్లతో చరిత్ర సృష్టించిన ప్రఫుల్ హింగే
- నిలబడ్డ జడ్డూ, ఫెరీరా.. కానీ దక్కని ఫలితం
- 57 పరుగుల తేడాతో హైదరాబాద్ ఘనవిజయం.




న్యూఢిల్లీ ఏప్రిల్ 12 (నేటి దర్శిని)
పంతొమ్మిదో సీజన్‌లో వరస ఓటములకు సన్‌రైజర్స్ హైదరాబాద్ గుడ్ బై చెప్పేసింది. సొంత గడ్డపై అదరగొట్టిన ఆరెంజ్ ఆర్మీ టేబుల్ టాపర్ రాజస్థాన్ రాయల్స్ ను చిత్తుగా ఓడించింది. ఇషాన్ కిషన్(91) బ్యాటుతో విధ్వంసం సృష్టిస్తే.. కుర్ర పేసర్లు ప్రఫుల్ హింగే(4-34), షకీబ్ హుస్సేన్(4-24)లు రాజస్థాన్ బ్యాటర్లను బెంబేలెత్తించారు. ప్రఫుల్ ఒకే ఓవర్లో మూడు వికెట్లతో టాపార్డర్‌ను కూల్చగా.. టెయిలెండర్లను హుస్సేన్ మడతపెట్టేశాడు. అంతే.. సన్‌రైజర్స్ జట్టు ఉప్పల్ మైదానంలో సగర్వంగా, సంబురంగా గెలుపు తోవ తొక్కింది.ఐపీఎల్‌లో బ్యాటర్లనే నమ్ముకొనే సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను ఈసారి బౌలర్లు గెలిపించారు. ఈ సీజన్‌లో ఓడిన మూడు మ్యాచుల్లో బౌలర్లే విలన్లు.. కాగా ఉప్పల్ స్టేడియంలో మాత్రం పోటీపడి వికెట్లు తీసి రాజస్థాన్ రాయల్స్‌కు తొలి ఓటమి రుచి చూపించారు. 217 పరుగుల ఛేదనలో తొలి ఓవర్లోనే ప్రఫుల్ హింగే (4-34) మూడు వికెట్లతో చరిత్ర సృష్టించాడు. మొదటి బంతికే వైభవ్ సూర్యవంశీ(0)ని బోల్తా కొట్టించాడీ కుర్రాడు. పెద్ద షాట్ ఆడాలనుకున్న వైభవ్ బంతిని వికెట్ల వెనకాల గాల్లోకి లేపగా.. -మిగతా 2 లో

## నేడు బీహార్ సీఎం ఎన్నిక..

- బీజేపీ నుంచి తొలి ముఖ్యమంత్రి!



పాట్నా ఏప్రిల్ 12 (నేటి దర్శిని)
బీహార్‌కు తమ పార్టీ నుంచి మొదటి ముఖ్యమంత్రి ఎవరవుతారనేది మంగళవారం తేలనుందని ఆ రాష్ట్ర బీజేపీ నాయకులు సోమవారం తెలిపారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఇందుకోసం కేంద్ర పరిశీలకుడిగా వస్తారని.. ఆయనే ముఖ్యమంత్రి ఎవరో వెల్లడిస్తారని వారు చెప్పారు. మంగళవారం చివరి క్యాబినెట్ -మిగతా 2 లో

## నన్ను ఓడించేందుకు కేంద్రం, 19 రాష్ట్రాలు ఏకం

- సీఎం మమతా బెనర్జీ


2

## రాష్ట్రం నిప్పుల కొలిమి..


- అన్ని జిల్లాల్లోనూ 41 డిగ్రీలకు పైగా
- వచ్చే మూడ్రోజులు మరింత ఎండలు
- అన్ని జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ
- 19 నుంచి 45 డిగ్రీలు దాటే అవకాశం
- హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక


2

## హెర్మూజ్ దిగ్బంధం..

### ఇరాన్ రేవులకు నౌకల రాకపోకలు బంద్

- అమల్లోకి ట్రంప్ ఆదేశాలు
- భారీగా బలగాలను మోహరించిన నౌకాదళం
- మా జోలికొస్తే పర్షియన్ గల్ఫ్‌లోని ఏ ఓడరేవూ సురక్షితంగా ఉండదు
- యూఎస్‌కు ఇరాన్ వార్నింగ్





టెహ్రాన్, ఏప్రిల్ 12 (నేటి దర్శిని)
ఇరాన్‌తో కీలక చర్చలు ఎటువంటి పురోగతి లేకుండా విఫలమైన తర్వాత వ్యూహాత్మకంగా కీలకమైన హెర్మూజ్ జలసంధి ద్వారా ఇరాన్ ఓడరేవులను కలిపే సముద్రమార్గాన్ని అమెరికా నౌకాదళం దిగ్బంధించడం ప్రారంభిస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదివారం చేసిన ప్రకటన అమలులోకి వచ్చింది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ఇరాన్ ఓడ రేవుల్లోకి రాకపోకలు సాగించే నౌకలను లక్ష్యంగా చేసుకుని -మిగతా 2 లో

## మహిళా రిజర్వేషన్లపై రేవంత్‌కు అవగాహన లేదు

- పార్లమెంట్ చర్చలో ఎంపీలు ఎవరైనా మాట్లాడవచ్చు
- రేవంత్ ఎక్స్ పోస్ట్‌పై కిషన్ రెడ్డి అభ్యంతరం



హైదరాబాద్ ఏప్రిల్ 12 (నేటి దర్శిని)
మహిళా రిజర్వేషన్లపైన సీఎం రేవంత్ రెడ్డి అవగాహన లోపంతో మాట్లాడుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. 15, 16, 17 తేదీల్లో పార్లమెంట్‌లో జరిగే చర్చలో అందరు ఎంపీలు మాట్లాడవచ్చని వెల్లడించారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నిర్ణయం తీసుకున్నారని వివరించారు. మహిళా రిజర్వేషన్లపై రాజకీయాలు చేయొద్దని -మిగతా 2 లో



## ఇరాన్‌పై మళ్లీ యుద్ధం..

- ఇజ్రాయెల్ సైన్యం సన్నాహాలు
- పునరాలోచనలో ట్రంప్

న్యూఢిల్లీ,
అమెరికా, ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమైన దరిమిలా ఇరాన్‌పై మళ్లీ యుద్ధానికి ఇజ్రాయెల్ రక్షణ దళం (ఐడీఎఫ్) సిద్ధమవుతున్నట్లు మూడు ప్రధాన హిబ్రూ టీవీలు సోమవారం వెల్లడించాయి. ఈ సమాచారాన్ని ఉద్దేశపూర్వకంగా ఇజ్రాయెల్ రక్షణ అధికారులు లీక్ చేసినట్లు తెలుస్తున్నది. రెండు వారాల కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిన వారం లోపలే ఈ పరిణామం చోటుచేసుకుంటున్నది. పశ్చిమాసియాలో యుద్ధాన్ని శాశ్వతంగా ముగించేందుకు ఉద్దేశించి పాకిస్థాన్ మధ్యవర్తిత్వంలో ఇస్లామాబాద్‌లో 21 గంటలపాటు జరిగిన శాంతి చర్చలు విఫలమైన తర్వాత 48 గంటల్లోనే మళ్లీ ఇరాన్‌తో తలపడేందుకు ఐడీఎఫ్ సన్నాహాలు చేస్తున్నట్లు వార్తలు వెలువడ్డాయి.ఇరాన్‌తో మళ్లీ యుద్ధాన్ని పునరుద్ధరించేందుకు సన్నాహాలు చేపట్టాలని ఐడీఎఫ్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్ -మిగతా 2 లో

## భూ పరిపాలనకు కొత్త దిక్సూచి భూభారతి

### చరిత్రాత్మక చట్టానికి నేటితో ఏడాది పూర్తి

- ఏడాదిలో 5కోట్లకు పైగా భూభారతి పోర్టల్ సందర్శన
- 70 లక్షల మంది పోర్టల్ ద్వారా లాగిన్
- పాతసర్వే పద్ధతులకు స్వస్తి
- రోవర్లతో సర్వే ప్రతి సర్వే నెంబర్‌కు భూధార్
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

3.80లక్షల మందికి పాస్‌బుక్‌ల జారీ



హైదరాబాద్ ఏప్రిల్ 12 (నేటి దర్శిని)
ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో కుప్పకూలిన రెవెన్యూ వ్యవస్థను గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో పునర్నిర్మిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భూహక్కుల పరిరక్షణ, పారదర్శకత, అవినీతి రహిత సేవలు సామాన్యుడికి సులభంగా అందేలా గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం తెలంగాణ చరిత్రలో కీలక సంస్కరణగా నిలుస్తోందన్నారు. ఈనెల 14వ తేదీతో -మిగతా 2 లో



## అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు

- వికలాంగులకు ట్రై సైకిళ్లు
- మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ
- ఫోన్‌ల కొనుగోళ్లలో అక్రమాలు లేవన్న తుమ్మల

ఖమ్మం
సంక్షేమ పథకాల అమలు, మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా ముందడుగు వేసింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని, అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు, వికలాంగులకు ట్రై సైకిళ్లు, మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ సందర్భంగా మంత్రి తుమ్మల కీలక వ్యాఖ్యలు చేశారు. అంగన్వాడీల సేవలు అమూల్యమని, రాజకీయాలకు అతీతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ' -మిగతా 2 లో

WWW.NETIDARSHINI.COM
RNI NO: TGTEL/25/A0471
తెలుగు దిన పత్రిక
సత్య శోధనే మా లక్ష్యం

## తెలంగాణలో దోస్త్ నోటిఫికేషన్ విడుదల

మొదటి తరువాయి

సీట్ల కేటాయింపు అనంతరం ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. ఇక రెండో దశ సీట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ మే 15వ తేదీ నుంచి మే 25వ తేదీ వరకు కొనసాగనుంది. మే 15వ తేదీ నుంచి మే 26వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. మే 30వ తేదీ సీట్లు కేటాయిస్తారు. మూడో విడత రిజిస్ట్రేషన్ ప్రక్రియ మే 31వ తేదీ నుంచి జూన్ 15వ తేదీ వరకు జరగనుంది. జూన్ 16వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. జూన్ 20వ తేదీన సీట్ల కేటాయింపు ఉంటుంది. రెండో, మూడో విడత సీట్ల కేటాయింపు అనంతరం కూడా ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. సీట్లు పొందిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో జూన్ 20 నుంచి 27వ తేదీ మధ్యలో హాజరై అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. జూన్ 29, 30వ తేదీల్లో ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తారు. జూలై 1వ తేదీ నుంచి తరగతులు ప్రారంభమవుతాయి.

## టేబుల్ టాపర్‌ను వణికించిన సన్‌రైజర్స్

మొదటి తరువాయి

వికెట్ కీపర్ సలీల్ అరోరా ఒడుపుగా అందుకున్నాడు. ఆ షాక్ నుంచి తేరుకునేలోపే ధ్రువ్ జరెల్(0)ను బౌల్డ్ చేశాడీ పేసర్.అంతేనా.. అరంగేట్రం మ్యాచ్ ఆడుతున్న ప్రిటోరియస్(0)ను ఔట్ చేసి రాజస్థాన్‌ను గట్టి దెబ్బ కొట్టాడు ప్రఫుల్. ఆ తర్వాతి ఓవర్లో యశస్వీ జైస్వాల్(1)ను షకీబ్ హుస్సేన్ ఔట్ చేయడంతో 2 పరుగులకే రాజస్థాన్ నాలుగు కీలక వికెట్లు కోల్పోయింది. ఇక ఆ జట్టు చిత్తుగా ఓడడం ఖాయమనుకున్న వేళ రవీంద్ర జడేజా(48), డొనొవాన్ ఫెరీరా(69) క్రీజులో పాతుకుపోయారు. సన్‌రైజర్స్ బౌలర్లను విసిగిస్తూ.. సింగిల్స్, డబుల్స్ దొంగిలించారు. కాస్త కుదురుకున్నాక గేర్ మార్చిన ఫెరీరా ఫోర్లు, సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పిన ఈ జోడీని ఎట్టకేలకు ఫెరీరాను బౌల్డ్ చేసి విడదీశాడు హుస్సేన్. కాసేపటికే మలింగ ఓవర్లో జడ్డూ వెనుదిరిగాడు. మరోసారి బంతి అందుకున్న హుస్సేన్ రెండు వికెట్లు తీసినా.. ఆఖర్లో తుషార్ దేశ్‌పాండే(25) సిక్సర్లతో హోరెత్తించాడు. కానీ, మలింగ ఓవర్లో షాట్ గురి తప్పగా ఇషాన్ చేతికి చిక్కాడు. దాంతో.. రాజస్థాన్ 159కి కుప్పకూలగా 57 పరుగుల తేడాతో సన్‌రైజర్స్ గెలుపొందింది.

## నేడు బీహార్ సీఎం ఎన్నిక..

మొదటి తరువాయి

సమావేశం తర్వాత నితీశ్ తన పదవికి రాజీనామా చేస్తారని ప్రచారం జరుగుతున్నది.దీంతో బుధవారం కొత్త సీఎం ప్రమాణ స్వీకారం ఉండొచ్చని బీజేపీ వర్గాలు చెప్తున్నాయి. శివరాజ్ సమక్షంలో తమ ఎమ్మెల్యేలు శాసనసభా పక్ష నాయకుడిని ఎన్నుకుంటారని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సంజయ్ సరయోగి మీడియాకు తెలిపారు. బీసీ లేదా దళితుడు బీజేపీ నుంచి సీఎం అవుతారని ఆ పార్టీ నాయకులు అంచనా వేస్తున్నారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి పేరు సీఎం రేసులో ప్రముఖంగా వినిపిస్తున్నది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ కూడా పోటీలో ఉన్నారు.

## మహిళా రిజర్వేషన్లపై రేవంత్‌కు అవగాహన లేదు

మొదటి తరువాయి

కాంగ్రెస్‌ని కోరారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ఎక్స్ పోస్టుపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. దశాబ్దాలుగా కాంగ్రెస్ పరిపాలన చేసిందని.. అంబేద్కర్ చెప్పిన మహిళల రిజర్వేషన్ల గురించి ఎందుకు పట్టించుకో లేదని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మహిళలకు రిజర్వేషన్లు తీసుకువస్తుంటే కోడి గుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం కాంగ్రెస్ నేతలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. 70 కోట్ల మంది మహిళల గౌరవాన్ని పెంచాలని.. వారికి హక్కులు కల్పించాలని రిజర్వేషన్లు తీసుకువస్తున్నామని చెప్పారు. తాము దక్షిణాదిలోనే ఉన్నామని.. ఎవరికీ అన్యాయం జరగకుండా మోదీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలంటే డీలిమిటేషన్ చేయాల్సిందేనని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నేతలు మహిళా రిజర్వేషన్లకు సహకరించాలని కోరారు. పూర్తిస్థాయి సెన్సెస్ రావాలంటే రెండు సంవత్సరాల సమయం పడుతుందని.. మిడిమిడి జ్ఞానంతో మాట్లాడవద్దని హితవు పలికారు. వారానికి ఒకసారి ఢిల్లీకి సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు వెళ్తున్నారో తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఒక కార్పొరేషన్ పదవి ఇవ్వాలన్న ఢిల్లీకి కట్టలు మోయాలని విమర్శించారు. బీజేపీ విధానం అది కాదని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలు ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## ఇరాన్‌పై మళ్లీ యుద్ధం..

మొదటి తరువాయి

ఎయాల్ జమీర్ సైన్యాన్ని ఆదేశించినట్లు వెబ్‌సైట్ న్యూస్ సైట్ ఆదివారం పేర్కొన్నది. ఇరాన్ నుంచి కూడా ఆకస్మిక దాడులు ఎదురయ్యే అవకాశం ఉన్నందున అందుకు తగ్గట్లు సంసిద్ధంగా ఉండాలని కూడా జమీర్ సైన్యాన్ని ఆదేశించినట్లు చానెల్ న్యూస్ వెల్లడించింది. ఇలా ఉండగా హొర్ముజ్ జలసంధి దిగ్బంధంతోపాటు ఇరాన్‌పై పరిమిత సైనిక దాడులు పునరుద్ధరించే విషయాన్ని తన సలహాదారులు పరిశీలిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. యుద్ధాల పట్ల అసంతృప్తిగా ఉన్న ట్రంప్ ఇరాన్‌పై పూర్తి స్థాయి యుద్ధాన్ని తిరిగి ప్రారంభించే అవకాశం చాలా తక్కువని అమెరికన్ అధికారులను ఉటంకిస్తూ వాల్ స్ట్రీట్ జర్నల్ ఆదివారం పేర్కొన్నది.

## అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు

మొదటి తరువాయి

అంగన్వాడీలకు రాజకీయాలతో పనిలేదు. పేద ప్రజలకు, చిన్నారులకు సేవ చేసే గొప్ప భాగ్యం మీకు దక్కింది. యూనియన్ల పేరుతో గొడవలు చేయడం వల్ల జీవితాలు బాగుపడవు, నిబద్ధతతో పనిచేస్తే మీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది' అని మంత్రి చెప్పారు. స్మార్ట్ ఫోన్ల కొనుగోలుపై జరుగుతున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. నేరుగా కంపెనీ నుంచే అతి తక్కువ ధరకే ఫోన్లు కొనుగోలు చేశామని, పారదర్శకత కోసమే ఈ డిజిటల్ విప్లవాన్ని అంగన్వాడీల్లో ప్రవేశపెట్టామని స్పష్టం చేశారు. జిల్లావ్యాప్తంగా అంగన్వాడీలకు కొత్త భవనాల నిర్మాణం చేపడుతున్నామని, గతంలో తానే మంత్రిగా ఉన్నప్పుడు రెండుసార్లు జీతాలు పెంచిన విషయాన్ని ఆయన గుర్తుకు తెచ్చుకున్నారు. మంత్రి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన 'ఇందిరా మహిళా శక్తి సంబరాల'లో భాగంగా 500 మంది మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళా సంక్షేమంపై ప్రభుత్వం చేస్తున్న ఖర్చును మంత్రి వివరించారు. డ్వాక్రా మహిళల కోసం ఈ ఏడాది 23 వేల కోట్ల రూపాయల రుణాలను మంజూరు చేశామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఇప్పటివరకు 10 వేల కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు. పేదలందరికీ సన్నబియ్యం అందించడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం 14 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని, గత ప్రభుత్వ హయాంలో జరిగిన రేషన్ బియ్యం అక్రమాలకు అడ్డుకట్ట వేశామని చెప్పారు. ముఖ్యంగా మహిళలు తమ పిల్లల చదువుపై దృష్టి సారించాలని మంత్రి కోరారు. ఖమ్మం జిల్లాలో 3,000 మంది పిల్లలకు గురుకులాల్లో చదువుకునే అవకాశం ఉందని, ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం ఏడాదికి 1.50 లక్షల రూపాయలు ఖర్చు చేస్తోందని వెల్లడించారు. ఉన్నత విద్య చదివిస్తేనే కుటుంబాలు పేదరికం నుంచి బయటపడతాయని ఆయన వెల్లడించారు.

# మహిళా రిజర్వేషన్లతో పునర్విభజన లింక్

మొదటి తరువాయి


. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసమే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. డీలిమిటేషన్ అనేది రాజకీయ పార్టీలకో, ప్రభుత్వానికో సంబంధించిన అంశం కాదని స్పష్టం చేసిన సీఎం రేవంత్, దీనిని మహిళా రిజర్వేషన్లతో కలిపి చూపించడం సరైంది కాదన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఈ రెండు అంశాలను కలిపి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోందని విమర్శించారు. సోమవారం సాయంత్రం సచివాలయంలో ఆయన మత్రులు, ఎంపిలు, ఇతర నాయకులతో కలసి మీడియా సమావేశంలో మాట్లాడారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా దుష్ప్రచారం జరుగుతోందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మహిళలకు ఓటుహక్కు, రాజకీయ రిజర్వేషన్లు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళలు ముఖ్యమైన పదవులు చేపట్టిన విషయాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ రెండూ వేర్వేరు అంశాలని స్పష్టం చేసిన రేవంత్ రెడ్డి, వీటిని కలిపి బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తోందని విమర్శించారు. ముఖ్యంగా 2011 జనాభా లెక్కల ఆధారంగా ఈ రెండు అంశాలను అనుసంధానించడం వెనుక రాజకీయ కుట్ర, వివక్ష ఉన్నాయని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు తమ పూర్తి మద్దతు ఉందని ప్రకటించిన సీఎం రేవంత్, ప్రస్తుతం ఉన్న పార్లమెంట్ సీట్ల ఆధారంగానే ఈ బిల్లును అమలు చేయాలని కేంద్రాన్ని కోరారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలోనే ఈ బిల్లును అమలు చేసి ఉంటే, మరింత మంది మహిళలు పార్లమెంట్‌కు ఎన్నికయ్యేవారని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.రాజ్యాంగంలోనే పురుషులతో పాటు మహిళలకు ఓటు హక్కు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. అప్పటికిప్రపంచంలోని చాలా దేశాల్లో మహిళలకు ఓటు హక్కు లేదు.. పురుషులతో పాటు మహిళలకు సమాన అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు. దేశ ప్రధానిగా, రాష్ట్రపతిగా, లోక్ సభస్పీకర్ గా, ముఖ్యమంత్రులుగా, గవర్నర్లుగా చాలా రాజ్యాంగబద్ధమైన పదవుల్లో మహిళలకు కాంగ్రెస్ అవకాశం కల్పించిందని గుర్తు చేశారు. మహిళలనాయకత్వంలోపనిచేసిన పార్టీ కాంగ్రెస్.. రాజీవ్ గాంధీ స్థానిక సంస్థల్లోమహిళలకురిజర్వేషన్లుతీసుకువచ్చారు.. సోనియా గాంధీ నాయకత్వంలో చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువచ్చారు.. అప్పుడు రాజ్యసభలో ఆమోదించారు..బీజేపీ సహకరించకపోవడం వల్లనే లోక్ సభలోమహిళారిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందలేదన్నారు. ఇంతకాలం ప్రధాని మోదీ ఈ బిల్లును పట్టించుకోలేదు. 2023 లో మహిళారిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతుఇచ్చింది.. 2026 జనాభాలెక్కల తర్వాతగెజిట్ ఆధారంగా మహిళారిజర్వేషన్లు అమలు చేస్తామని చట్టం చేశారు... 2026జనభా లెక్కలు పూర్తి చేసి అమలు చేయకుండా 2011జనాభాలెక్కల ఆధారంగా చట్టం ముందుకు తెస్తున్నారు.. 2026జనాభా లెక్కలప్రకారం నిబంధనను సవరించుకుంటే 2029 లోక్ సభతో పాటు వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు అమలుచేయొచ్చన్నారు. ఇకపోతే 2011 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ చేయాలని ఎన్డీయే చూస్తోందన్నారు. కానీ, 2026 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలన్నది కాంగ్రెస్ డిమాండ్ అని చెప్పారు. ఈ రెండింటినీ కలపడం, పాత జనాభా లెక్కల ప్రకారం వెళ్లడంలో కుట్ర ఉందని ఆక్షేపించారు. 33శాతం మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. ఈ రిజర్వేషన్లను ఆర్నెల్లలోనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. డీలిమిటేషన్ ప్రక్రియ చాలా ప్రమాదకర దిశలో వెళ్తోంది. చిన్న రాష్ట్రాలు, దక్షిణాదికి అన్యాయం జరిగేలా మోదీ కుట్ర చేస్తున్నారు. కుటుంబ నియంత్రణను దక్షిణాది రాష్ట్రాలు సమర్థంగా అమలు చేశాయి. ఉత్తరాదిలో అది సరిగ్గా అమలు కాకపోవడం వల్లే జనాభా విపరీతంగా పెరిగింది. జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపు వద్దని దక్షిణాది రాష్ట్రాలు గట్టిగా చెప్పాయి. దక్షిణాది రాష్ట్రాల వ్యతిరేకత వల్ల మోదీ కొత్త ప్రతిపాదన తీసుకొచ్చారు. ప్రతి రాష్ట్రంలో 50శాతం సీట్లు పెంచుతామని చెబుతున్నారు. ఇలా చేస్తే.. యూపీ, బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో సీట్లు బాగా పెరగనున్నాయి. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య లోక్‌సభ సీట్లలో అంతరం భారీగా పెరుగుతుందన్నారు. సీట్ల పెంపు తర్వాత దక్షిణాదిలో 195 లోక్‌సభ స్థానాలు అవుతాయి. ఉత్తరాదిలో సీట్లు 620కి పెరుగుతాయి. ఉత్తర, దక్షిణాది మధ్య ప్రస్తుతం ఉన్న 210 సీట్ల అంతరం 412కి పెరుగుతుంది. ఎన్డీయే ప్రభుత్వంలో దక్షిణాది రాష్ట్రాలకు ఏమాత్రం ప్రాధాన్యం దక్కడం లేదు. కేంద్రంలోని కీలక శాఖలు ఏవీ దక్షిణాది రాష్ట్రాలకు ఇవ్వడం లేదు. సీట్లు పెంచాలనుకుంటే అఖిలపక్షాన్ని పిలిచి మాట్లాడాలి. ఏ ప్రాతిపదికన 50 శాతం సీట్లు పెంచుతారు? సీట్లు 50 శాతం పెంచాలని మోదీకి ఏ దేవుడు చెప్పాడు? 50శాతం సీట్లు పెంచితే ఉత్తరాది, దక్షిణాది మధ్య తీవ్ర అంతరం ఏర్పడుతుంది. దక్షిణాదిపై చూపుతున్న వివక్షతో దేశ సమగ్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దక్షిణాది రాష్ట్రాల పట్ల వివక్షను మరింత పెంచేలా భాజపా వ్యవహరిస్తోందన్నారు.

# హొర్ముజ్ దిగ్బంధం..

మొదటి తరువాయి

సోమవారం ఉదయం 10 గంటలకు(ఈఎస్ కాలమానం ప్రకారం) భారత కాలమానం ప్రకారం సోమవారం రాత్రి 7.30 గంటలకు) ఈ దిగ్బంధం అమల్లోకి వచ్చింది. ఈ విషయాన్ని యూఎస్ సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) తెలిపింది. అరేబియా గల్ఫ్, గల్ఫ్ ఆఫ్ ఒమన్‌సహా ఇరాన్ ఓడరేవులు, తీర ప్రాంతాలను ఉపయోగించే అన్ని దేశాల నౌకలపైన నిష్పాక్షికంగా ఈ చర్యను అమలు చేస్తున్నట్లు సెంట్‌కామ్ తెలిపింది. అయితే అమెరికా సైన్యం జలసంధిని పూర్తిగా మూసివేయలేదు. ఇరానేతర ఓడరేవులకు రాకపోకలు సాగించే నౌకల నౌకాయాన స్వేచ్ఛ కొనసాగుతుందని పేర్కొన్నది. ప్రపంచ నౌకా రవాణా మార్గాలకు పూర్తిగా అంతరాయం కలిగించకుండా, ఇరాన్‌ను ఏకాకిని చేయడమే లక్ష్యంగా ఇది ఒక క్రమబద్ధమైన విధానాన్ని అనుసరిస్తోందని సెంట్‌కామ్ సూచించింది. ఇరాన్ ఓడరేవుల్లోకి రాకపోకలు సాగించే అన్ని నౌకలకు ఈ దిగ్బంధం వర్తిస్తుందని సెంట్‌కామ్ తెలిపింది. తమ ఆదేశాలను ఉల్లంఘించిన నౌకలను అడ్డుకోవడం లేదా స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని స్పష్టంచేసింది.

### ట్రంప్ తీవ్ర హెచ్చరికలు



ఇరాన్‌కు చట్టవిరుద్ధమైన సుంకాలు చెల్లించే ఏ నౌక అయినా తీవ్ర పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుందని ట్రంప్ హెచ్చరించారు. ఇరాన్ నౌకాదళానికి చెందిన 158 నౌకలు పూర్తిగా నాశనమై సముద్ర గర్భంలో కూరుకుపోయాయని, తాము దెబ్బతీయనవి వారి వద్ద ఉన్న ఫాస్ట్ అటాక్ షిప్స్ అని పిలుచుకునే కొద్ది సంఖ్యలోని నౌకలు మాత్రమేనని ట్రంప్ పేర్కొన్నారు. తాము వాటిని పెద్ద ముప్పుగా పరిగణించడం లేదని, అయితే ఈ నౌకలలో ఏవైనా తమ దిగ్బంధనానికి సమీపంలోకి వస్తే సముద్రంలో పడవల్లోని డ్రగ్స్ వ్యాపారులపై తాము ఉపయోగించే అదే విధ్వంసక పద్ధతిని ఉపయోగించి వాటిని తక్షణమే నిర్మూలిస్తామని ట్రంప్ హెచ్చరించారు. అమెరికా లేదా వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకునే ఇరాన్ బలగాలపై తీవ్ర ప్రతీకారం తీర్చుకుంటామని కూడా ఆయన హెచ్చరించారు. మాపై గాని, శాంతియుక నౌకలపై గాని కాల్పులు జరిపే ఏ ఇరానీయుడినైనా తునాతునకలు చేస్తాం అని ట్రంప్ పేర్కొన్నారు.

### మీరు పోరాడితే.. మేమూ పోరాడుతాం..

ట్రంప్ హెచ్చరికలపై ఇరాన్ వేగంగా స్పందించింది. హొర్ముజ్ జలసంధి సమీపంలో ఏ విదేశీ సైనిక ఉనికి అయినా కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించినట్లుగానే పరిగణిస్తామని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్‌జీసీ) హెచ్చరించింది. ఇరాన్ రేవులు, తీర ప్రాంతాలపై సోమవారం నుంచి దిగ్బంధం అమలు చేస్తామని అమెరికా ప్రకటించిన నేపథ్యంలో తమ రేవులకు ముప్పు వాటిల్లిన పక్షంలో పర్షియన్ గల్ఫ్ లేదా ఒమన్ సముద్రంలోని ఏ ఓడరేవు కూడా సురక్షితంగా ఉండబోదని ఐఆర్‌జీసీ హెచ్చరించింది. ప్రాంతీయ సముద్ర భద్రతను అందరూ పంచుకోవాలి. పర్షియన్ గల్ఫ్, ఒమన్ సముద్రంలో భద్రత అందరి కోసం లేదా ఎవరి కోసం కాదు. ఈ ప్రాంతంలోని ఏ ఓడరేవు కూడా సురక్షితంగా ఉండదు అని ప్రకటించింది.

# భూ పరిపాలనకు కొత్త దిక్సూచి భూభారతి

మొదటి తరువాయి

భూభారతి చట్టం అమలులోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా సోమవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి గారు అధికారులతో భూభారతి చట్టంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇది కేవలం ఒక చట్టానికి ఏడాది పూర్తైన సందర్భం మాత్రమే కాదని, తెలంగాణ రాష్ట్రంలో భూహక్కుల రక్షణకు ప్రారంభమైన కొత్త శకానికి నాందిపలికిన రోజని వ్యాఖ్యానించారు. భూభారతి చట్టానికి ముందు ఆ తర్వాత ఉన్న పరిస్థితులపై అధికారులతో చర్చించారు. ఈ చట్టం తీసుకువచ్చే నాటికి ధరణి పోర్టల్ వల్ల తెలంగాణ ప్రజానీకం ఎదుర్కొన్న పరిస్థితులను ఈ సందర్భంగా మంత్రిగారు గుర్తు చేశారు. 'నాటి పరిస్థితిని పూర్తిగా మార్చాలన్న సంకల్పంతో పారదర్శకత, బాధ్యతాయుత, వేగం అనే మూడు ప్రధాన సూత్రాలతో రెవెన్యూ వ్యవస్థను ప్రజలకు చేరువచేస్తున్నాం. ఈ క్రమంలోనే చారిత్రాత్మకమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చాం. ఈ చట్టం రాష్ట్రంలోని భూ పరిపాలనను పారదర్శకంగా సులభంగా మార్చింది. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో సరైన విధివిధానాలు లేకుండా తీసుకొచ్చిన 2020 ఆర్వోఆర్ చట్టం, ధరణి పోర్టల్ వల్ల లక్షలాది మంది ప్రజలు తమ భూముల హక్కుల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భూమి తమదే అయినప్పటికీ హక్కులను నిరూపించుకునేందుకు అధికారుల, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేది. ఆనాటి పరిస్థితులను చూసి అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలుపుతామని ఇచ్చిన మాటను నిలబెట్టుకొని గత ఏడాది ఏప్రిల్ 14న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి రోజున గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి చేతుల మీదుగా భూభారతి పోర్టల్‌ను ఆవిష్కరించుకున్నాం. తెలంగాణ రైతాంగానికి భూ భద్రత కల్పించడంలో భూభారతి ఒక బలమైన ఆయుధంగా మారింది. భూ వివాదాలకు చరమగీతం పాడుతూ, సామాన్యుడికి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే తిప్పలు తగ్గించడంలో ఈ ఏడాది కాలం ఒక గొప్ప ముందడుగుగా నిలిచింది. ఈ 12 నెలల కాలంలో భూభారతి పోర్టల్ పాత చిక్కుముడులను విప్పడంలో కీలక పాత్ర పోషించింది. ఈ పోర్టల్ ప్రారంభించిన ఏడాదిలోపే 5.20 కోట్లకు పైగా ప్రజలు ఈ పోర్టల్‌ను సందర్శించారు. సుమారు 67 లక్షల మంది పోర్టల్ ద్వారా లాగిన్ అయ్యారు. ప్రజల కోసం రెవెన్యూ శాఖ లో గణనీయమైన మార్పులు తెస్తున్నాం. రైతులకు పారదర్శకంగా సులభతరమైన సేవలు అందించడానికి రెవెన్యూ, సర్వే, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చి కేంద్ర ప్రభుత్వం సంస్థ ఎన్.ఐ.సి.తో కలిసి రూపొందించిన ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను ఈనెల 2వ తేదీ నుంచి ఐదు జిల్లాల్లోని ఐదు మండలాల్లో? ప్రయోగాత్మకంగా ప్రారంభించడం జరిగింది. ఇక్కడ ఎదురయ్యే మంచి చెడులను పరిగణనలోకి తీసుకొని అవసరమైన మార్పులు చేర్పులు చేసి వచ్చే నెలలో జిల్లాకు ఒక మండలంలో ప్రారంభిస్తాం.ఈ ఐదు మండలాల్లో కూడా ప్రతి సర్వే నెంబరుకు భూధార్ నెంబర్‌ను కేటాయిస్తాం. రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న సంకల్పంతో మా ప్రభుత్వం పనిచేస్తోంది. రాష్ట్రంలో నిజాం కాలం నుంచి 378 గ్రామాలను నక్షాలు లేవు. ఇందులో ఐదు గ్రామాలలో రీ సర్వే పూర్తి చేసి భూదార్ నెంబర్ కేటాయించాం.మిగిలిన 373 గ్రామాల్లో రోవర్స్ వంటి ఆధునిక సర్వే సాంకేతికతను ఉపయోగించి రీసర్వే పనులు కొనసాగిస్తున్నాం.

## రాష్ట్రం నిప్పుల కొలిమి..

**-అన్ని జిల్లాల్లోనూ 41 డిగ్రీలకు పైగా**
**-వచ్చే మూడ్రోజులు మరింత ఎండలు**
**-అన్ని జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ**
**-19 నుంచి 45 డిగ్రీలు దాటే అవకాశం**
**-హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక**



**హైదరాబాద్,**

ఎండల తీవ్రతతో రాష్ట్రం నిప్పులకొలిమిలా మారింది. పెరిగిన ఎండలతోపాటు వడగాలులు, ఉక్కపోతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత మూడ్రోజులుగా ఎండలకు భయపడి బయటకు రావాలంటే జనం జంకుతున్నారు. దీంతో మధ్యాహ్న సమయాల్లో రహదారులన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఈక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో దాదాపు 41 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. దీంతో ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీచేసినట్టు తెలిపింది.

## నన్ను ఓడించేందుకు కేంద్రం, 19 రాష్ట్రాలు ఏకం

**కోల్‌కతా**



పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార తృణమూల్, విపక్ష బీజేపీ మధ్య పోటీ నువ్వానేనా అన్నట్టుగా సాగుతున్నది. తాజాగా సీఎం మమతా బెనర్జీ ఎన్నికల ప్రచారంలో బీజేపీపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. తనను ఓడించడానికి కేంద్రం, 19 రాష్ట్రాలు ఏకమయ్యాయని అన్నారు.సామాన్య ప్రజల కోసం తాను ఒంటిచేత్తో పోరాడుతున్నానని పేర్కొన్నారు. సోమవారం బీర్భుమ్ జిల్లాలో సురి ఎన్నికల ర్యాలీలో ఆమె మాట్లాడుతూ, ఢిల్లీ నుంచి బలగాలను దింపినంత మాత్రాన, పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో బీజేపీ గెలువలేదని ఆమె అన్నారు. తమ పార్టీ 226 స్థానాలకు మించి గెలుచుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్యే భావితరాలకు పనికొచ్చే విధంగా దిశానిర్దేశం చేయాలి

- సారా తాగి 120 ఏళ్లు బతకండి అనడం దురదృష్టకరం
- ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధి వదిలేసి వార్తల్లో నిలిచేందుకు రోజుకో సంచలన ఆరోపణలు చేస్తున్నారు
- బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి



**మిడ్జిల్, ఏప్రిల్ 13, (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో):** ప్రజాక్షేత్రంలో ప్రజల ద్వారా ఎన్నుకోబడ్డ ఎమ్మెల్యే ప్రజలకు భావితరాలకు పనికొచ్చే విధంగా దిశా నిర్దేశం చేయాలి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ఎలా ముందుకు తీసుకెళ్లాలి అనే దానిపై సమాలోచన చేయాలి కానీ ఇప్పసార తాగితే 120 ఏళ్లు బతుకుతారని అందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్ప సార తయారీకి అనుమతి ఇవ్వాలని కోరడం తో పాటు నియోజకవర్గ అభివృద్ధిని ఎన్నికలు ఇచ్చిన గాలికి వదిలేసి తాను ఎప్పుడు వార్తల్లో ఉండాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి రోజుకో సంచలన వార్తలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు, బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి. సోమవారం జడ్చర్ల పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు బుచ్చర్ల జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ....రాష్ట్రంలో ని 119 మంది ఎమ్మెల్యేలల్లో జడ్చర్ల ఎమ్మెల్యేను వెరైటీ ఎమ్మెల్యేగా పిలుస్తున్నారని రోజు ఒక సంచలనం ఉండాలి రోజు ఒక గొప్పతనం ఉండాలని తాను ఎప్పుడు వార్తల్లో ఉండాలని జడ్చర్ల ఎమ్మెల్యే భావిస్తున్నారని ఎమ్మెల్యే ధోరణి సిగ్గు చేటు అని అన్నారు. జడ్చర్ల నియోజకవర్గం నుండి ఒక తట్టెడు ఇసుక కూడా అక్రమంగా రవాణా చెయ్యనీయమని ఎన్నికల సమయంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారని కానీ జడ్చర్ల నియోజకవర్గం నుండి వందలాది ఇసుక టిప్పర్లు ఇతర ప్రాంతాలకు తరపుతున్నాయని ఫిల్టర్ ఇసుక మాఫియా పెట్రేగి పోతుందని వాటిపై ఎమ్మెల్యే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఎన్నికల సమయంలో ఇచ్చిన ఇసుక హామీని ఎమ్మెల్యే మర్చిపోయారా అని ప్రశ్నించారు జడ్చర్ల నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందని జడ్చర్ల మండలంలోని గంగాపూర్ నుండి బాలనగర్ వరకు నిర్మిస్తున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయని తద్వారా గంగాపూర్ లింగంపేట్ కోడుగల్ వెళ్లే విద్యార్థులు ప్రజలు రోడ్డు ప్రమాదాల బారిన పడి తీరా గాయాల పాలవుతున్నారని ఆ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం చేసేందుకు చొరవ చూపాలని కానీ ఇలా సంచలన ఆరోపణలు చేయడం కొరకు తప్పించొద్దని హితవు పలికారు స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గం లోని అభివృద్ధి పనులపై దృష్టి పెట్టకుంటే త్వరలోనే బిజెపి పార్టీ తరఫున రాస్తారోకోలు ధర్నాలు పాదయాత్రలు చెప్పట్టి నియోజకవర్గ అభివృద్ధి జరిగే వరకు పోరాడుతామని ముచ్చర్ల జనార్దన్ రెడ్డి హెచ్చరించారు.

# భారీగా రేషన్ బియ్యం స్వాధీనం

- 127 బస్తాలు పట్టివేత
- బోలెరో వాహనం సీజ్


**మిడ్జిల్ ఏప్రిల్ 13( నేటి దర్శిని ప్రతినిధి):** మిడ్జిల్ మండలం మసిగుండ్లపల్లి గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన భారీ స్థాయిలో రేషన్ బియ్యాన్ని జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టుకున్నారు. సోమవారం తెల్లవారుజామున సుమారు ఉదయం 6 గంటల సమయంలో, పక్కా సమాచారం మేరకు జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు గ్రామంలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా సుల్తాన్ ఇంట్లో అనుమానాస్పదంగా నిల్వ ఉంచిన బియ్యాన్ని పరిశీలించగా, అది ప్రభుత్వానికి చెందిన రేషన్ బియ్యం అని అధికారులు నిర్ధారించారు. వెంటనే సివిల్ సప్లయ్ శాఖ అధికారులకు మరియు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. ఈ సందర్భంగా ఎన్ఫోర్స్మెంట్ డీటీ వెంకటేశ్వర్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని



పరిశీలించారు. మొత్తం 127 భస్తాలు (52 క్వింటాళ్లు 17 కిలోలు) రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. అలాగే అక్కడే నిలిపి ఉంచిన అసిఫ్ బోలెరో వాహనాన్ని సీజ్ చేసి మిడ్జిల్ పోలీసులకు అప్పగించారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని ప్రైవేట్ వాహనాల ద్వారా జడ్చర్లలోని ఎంఎల్ఎస్ పాయింట్‌కు తరలించినట్లు ఎన్ఫోర్స్మెంట్ డీటీ వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ ఉంచిన వ్యక్తిపై అవసరమైన కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కఠిన చర్యలుప్రభుత్వం ప్రజలకు సరఫరా చేసే రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేయడం, రవాణా చేయడం వంటి చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని అధికారులు హెచ్చరించారు. ప్రజలు కూడా తమ పరిసర ప్రాంతాల్లో ఇలాంటి అక్రమ చర్యలు గమనిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.




## వికలాంగులకు స్కూటీలు,అంగన్వాడి టీచర్లకు ఫోన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే....





**ఆమనగల్లు ఏప్రిల్13(నేటి దర్శిని ప్రతినిధి):** ఆమనగల్లు మండల కేంద్రంలో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి సోమవారం వికలాంగులకు స్కూటీలు,అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ మండల,జిల్లా పరిషత్ ఎన్నికలలో దివ్యాంగులకు అవకాశం కల్పిస్తామని ఆయన అన్నారు. ఆమనగల్లు లో నాలుగు మండలాల దివ్యాంగులకు ట్రై స్కూటీలను పంపిణీ చేశారు. గత ప్రభుత్వంలో నిరాదరణకు గురైన దివ్యాంగుల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, మున్సిపల్ చైర్మన్ పత్యానాయక్, ఆమనగల్ ఏఎంసి చైర్మన్ యాట గీత, మండల కాంగ్రెస్ అధ్యక్షులు జగన్,మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు,ఎంగలి ప్రసాద్, అవ్వారి శివలింగం, మెకానిక్ బాబా, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రోటోకాల్ పాటించలేదంటున్న సర్పంచ్ శ్రీను నాయక్...



**ఆమనగల్లు,ఏప్రిల్ 13(నేటి దర్శిని ప్రతినిధి):** ఆమనగల్ మండల పరిధిలోని రామ్నుంతల గ్రామపంచాయతీ లో సోమవారం స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అయితే రామ్నుంతల గ్రామ సర్పంచ్ వడిత్యావత్ శ్రీను నాయక్ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని నిలదీశారు. సర్పంచుకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్నారుఅని ఎమ్మెల్యేను సర్పంచ్ శ్రీను నాయక్ నిలదీశారు.

## బిఆర్ఎస్ కోఆప్షన్ సభ్యుల నామినేషన్ దాఖలు....



**ఆమనగల్లు,ఏప్రిల్ 13(నేటి దర్శిని ప్రతినిధి):** ఆమనగల్లు మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ తరపున కోఆప్షన్ సభ్యులుగా నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 5వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము మిగతా కౌన్సిలర్లతో కలిసి మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్ కు సభ్యులుగా సయ్యద్ ఖలీల్,జంతుక అల్లాజీ,కమటం రాధమ్మ, అస్మత్ బేగం, అభ్యర్థులతో కలిసి అభ్యర్థుల తరఫున నామినేషన్ పత్రాలను కమిషనర్ కు అందించారు. ఈ సందర్భంగా పాపిశెట్టి రాము మాట్లాడుతూ ఇటీవల వెలువడిన మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మెజారిటీ స్థానాలు దక్కించుకున్న నాటకీయ పరిణామాలు చోటు చేసుకోవడంతో చైర్మన్ పీఠాన్ని కోల్పోయామని, ఇప్పుడు మెజారిటీ కౌన్సిలర్ సభ్యులు ఉండడంతో అధిక కో ఆప్షన్స్ స్థానాలు కైవసం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు నాగిళ్ల జగన్, యనమల్ల రమేష్,అంజయ్య యాదవ్, ఎంగలి భాగ్యమ్మ, కాలే యశోదమ్మ ,పుల్లారెడ్డి అనూష, బిఆర్ఎస్ నాయకులు ఎంగలి రఘు, చుక్క నిరంజన్ గౌడ్, సైదులు గౌడ్,విక్రమ్ పరమేష్ , పుల్లారెడ్డి శ్రీశైలం,గంజి శ్రీధర్, యంగలి యాదగిరి,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జి డబ్ల్యూ ఎం సి ప్రజావాణి కి ఫిర్యాదుల వెల్లువ...!



**ఉమ్మడి వరంగల్, ఏప్రిల్ 13(నేటి దర్శిని హీరో):** వరంగల్ మహానగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ప్రజల నుంచి అదనపు కమిషనర్ చంద్రశేఖర్ ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా వినతి పత్రాల సమస్యలను పరిష్కరించాలని సంబంధిత విభాగాలకు ఆదేశాలు జారీ చేశారు. ఫిర్యాదుల్లో అత్యధికంగా టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి 40 ఫిర్యాదులు వచ్చాయని, ఇంజనీరింగ్ విభాగంపై 24 మంది వినతిపత్రం అందజేశారని పేర్కొన్నారు.

తెలుగు దిన పత్రిక RNI NO: TGTEL/25/A0471

# అంబేద్కర్ చౌరస్తా పేరుతో విగ్రహాల ఆవిష్కరణ

● పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**ఎల్.బి.నగర్, ఏప్రిల్ 13 (నేటి దర్శిని):** హస్తినాపురం డివిజన్ పరిధిలోని లక్ష్మీ హోటల్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మరియు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి పలు ఎస్సీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, సమాజంలో సమానత్వం, న్యాయం కోసం అంబేద్కర్ మరియు జగ్జీవన్ రామ్ గారు చూపిన మార్గాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల విగ్రహాల ఏర్పాటులో కొన్ని రాజకీయ కక్షసాధింపు చర్యలు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. గత మూడు నెలల్లో ఇతర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన విగ్రహాలకు ఎలాంటి అడ్డంకులు లేకపోయినా, ఈ విగ్రహాల ఏర్పాటులో కొన్ని సమస్యలు ఎదురైనప్పటికీ వాటిని అధిగమించి విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. ఇలాంటి సందర్భాల్లో కక్షసాధింపు ధోరణికి తావులేకుండా సమన్యాయం పాటించాలని ఆయన సూచించారు. విగ్రహాల పట్ల ఎవరైనా అవమానకరంగా ప్రవర్తిస్తే



కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇకపై ఈ చౌరస్తాను "నందనవనం అంబేద్కర్ చౌరస్తా"గా పిలవాలని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ భారస పార్టీ అధ్యక్షుడు ఆందోజు సత్యంచారి, శ్రీనివాస్ నాయక్, నాగిరెడ్డి, నర్సింహా, కింగ్ మధు, గోపి మధు, రాజు గౌడ్, అనిత, మేడి యాదగిరి, పర్వతాలు, కృష్ణ, రెడ్డిమాల కృష్ణ, శ్రీశైలం, అయాజ్, శివ, వెంకట్, దయ్యాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర ఫలితాలలో మిడ్జిల్ మండలంలోని వాడియాల గ్రామానికి చెందిన నామని శివశంకర్ లత దంపతుల , కుమార్తె వర్ధిని ఎంపీసీలో 985కి గాను 1000మార్కులతో తల్లిదండ్రుల ప్రోత్సాహంతో సాధించాలని ,వర్ధిని తెలిపారు.. మరియు గ్రామస్థులు శుభాకాంక్షలు తెలియజేశారు..
(నేటి దర్శిని ప్రతినిధి మిడ్జిల్ )

# సురక్షిత ప్రయాణం చేయడం శ్రేయస్కరం: పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**ఉమ్మడి వరంగల్, ఏప్రిల్ 13(నేటి దర్శిని బ్యూరో):** వాహనదారులు రోడ్డు భద్రత నిబంధనలను పాటించి సురక్షిత ప్రయాణం చేయడం శ్రేయస్కరమని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం వరంగల్ నగరంలోని కాళోజి కళాక్షేత్రంలో నిర్వహించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా 'అరేయ్ అలైవ్' నిర్వహించినట్లు ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య, కూడా చైర్మన్ వెంకట్రాంరెడ్డి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ,హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.



# బీజేపీ చేస్తున్న కుల గణన కుట్రలను ఎండగడతాం

●కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడిపల్లి నరేందర్ రెడ్డి



**మిడ్జిల్, ఏప్రిల్ 13, (నేటి దర్శిని ప్రతినిధి):** మిడ్జిల్ మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీజిల్లా ప్రధాన కార్యదర్శి మేడిపల్లి నరేందర్ రెడ్డి నేటి దర్శిని ప్రతినిధితో మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం నిర్వహించనున్న రాబోయే జనగణనలో కుల గణన విధానం వెనుక ఉన్న ఉద్దేశాలపై సందేహాలు వ్యక్తం చేస్తూ, అది వెనుకబడిన తరగతులైన ఓబీసీల ప్రయోజనాలను ప్రతికూలంగా ప్రభావితం చేసే అవకాశముందని జిల్లా ప్రధాన కార్యదర్శి మేడిపల్లి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న విధానాలు సామాజిక సమానత్వాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని విమర్శించారు. ఓబీసీల హక్కులు మరియు అవకాశాలను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

# ఘనంగా యుటిఫ్ ఆవిర్భావ దినోత్సవం

**నారాయణఖేడ్,ఏప్రిల్ 13 (నేటి దర్శిని):** టీఎస్ యుటిఎఫ్ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం నారాయణఖేడ్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖేడ్ పట్టణంలోని టీఎస్ యుటిఎఫ్ భవన నిర్మాణం కొరకు ఆర్టీసి బస్సు డిపో వెనుకాల ప్రభుత్వం కేటాయించిన స్థలం వద్ద టీఎస్ యుటిఎఫ్ ఉద్యమ పతావిష్కరణను సంఘం మండల సీనియర్ నాయకులు సంగయ్య ఆవిష్కరించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు కాశీనాథ్ జాదవ్ హాజరై మాట్లాడుతూ.. 1974 ఆగస్టు 10న ప్రాంతాలు, క్యాడర్లు,మేనేజ్మెంట్లు, కులాలు,మతాల వారిగా ఉన్న సంఘాల అంతరాలను అధిగమించి రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులందరినీ సమైక్యపరిచి రాష్ట్రవ్యాప్తంగా ఒకే సంఘం ఉండాలనే దృఢ సంకల్పంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్థాపన జరిగింది అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 40 ఏళ్లు,తెలంగాణ రాష్ట్రంలో 12 ఏళ్లుగా పాఠశాల విద్యారంగ పరిరక్షణ కొరకు, ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమం కొరకు స్వతంత్రంగాను, ఐక్యంగాను రాజీలేని, సమరశీల,పోరాటాలు చేస్తున్న ఏకైక సంఘం యుటిఎఫ్ అన్నారు. అదేవిధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో బలవంతపు రిటైర్మెంట్లు,పని గంటలు,పనిదినాలు పెంచుటకు వ్యతిరేకంగాను,



రీగ్రూపింగ్ స్కేల్స్ సాధన,ఆటోమేటిక్ అడ్వాన్స్మెంట్ స్కీమ్, అప్రెంటిస్ విధానం రద్దు,2002 ఖూజ అన్ ట్రైన్ ద్వారా నియమకమైన స్పెషల్ విద్యావాలంటీర్లకి పాత పెన్షన్ విధానం వర్తింపు, నోషనల్ ఇంక్రిమెంటు,మరియు 2009లో ఉపాధ్యాయులకు 32 వేల పదోన్నతులు ఇప్పించడంలోను ఉమ్మడి రాష్ట్రంలో యూటీఎఫ్ కృషి చేసింది అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ఖుఖుఖీ గా ఉద్యోగులకు 30 శాతం ఫిట్మెంట్,పిఆర్సి సాధన,2024లో పదోన్నతులు సాధించుకోవడం జరిగిందని,ప్రభుత్వం వారి మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా పెండింగులో ఉన్న 5 డిఏలను క్లియర్ చేయాలని,పిఆర్సి రిపోర్టును తెప్పించుకొని బహిర్గతపరిచి 50 శాతంతో ఫిట్మెంట్ 1జూలై,2023 నుండి అమలు చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ఉపాధ్యాయుల, పెన్షనర్ల పెండింగ్ బిల్లులన్నింటినీ క్లియర్ చేయాలని,విద్యా కమిషన్ రిపోర్టులోని కొన్ని సిఫారసులు పాఠశాల పరిరక్షణకు మరియు ఉపాధ్యాయులకు వ్యతిరేకంగా నూతన జాతీయ విద్యా విధానం 2020కి అనుకూలంగానూ ఉన్నందున ఉపాధ్యాయ సంఘాలతో చర్చించిన తర్వాతనే ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని, ఉపాధ్యాయ అర్హత పరీక్ష (ఐజు) సీనియర్ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని,మోడల్ స్కూల్, గురుకుల,కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉద్యమాలు చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ సంగారెడ్డి జిల్లా కార్యదర్శులు బి.ఏసప్ప,నరేష్ నరసయ్య,హరిసింగ్ నారాయణఖేడ్ డివిజన్ పరిధిలోని వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏసుదాస్, శ్రీరామ్ నాయక్,జ్యోతి లింగం,రాములు, విట్టల్, నర్సింలు,కేతావత్ రవీందర్,కోల శివకుమార్, అంజయ్య,జావీద్, మహేష్ మరియు టిఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు సంగయ్య, బసవరాజ్, కాశీరాం, నాగయ్య, యాదయ్య, దత్తురాం తుకారం,గంగ మోహన్ శ్యామ్ రావు,పట్లోళ్ల సంజీవ్ కుమార్,రామ్మోహన్, సిద్దు స్వామి, పండరి, సూర్యకాంత్,విజయ్ పాల్,సర్దార్, మారుతి రావు,దేవిసింగ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల వినతులకు

●ఎస్పీ తక్షణ స్పందన సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు



**మిడ్జిల్, ఏప్రిల్ 13, (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో):** మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి (Grievance Day) కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ ప్రజల నుండి నేరుగా దరఖాస్తులను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలోని దరఖాస్తుదారులు తమ సమస్యలను తెలియజేయడానికి ఎస్పీ కార్యాలయానికి హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎస్పీ ప్రతి దరఖాస్తును స్వయంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించడం పోలీస్ శాఖ యొక్క ముఖ్య బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు త్వరితగతిన పరిష్కారం అందించడమే లక్ష్యమని, ఎవరైనా భయపడకుండా తమ ఫిర్యాదులను తెలియజేయాలని ఎస్పీ గారు సూచించారు. జిల్లా పోలీస్ శాఖ ప్రజల సేవలో ఎల్లప్పుడూ ముందుంటుందని, ప్రతి ఫిర్యాదుకు న్యాయం జరిగేలా కట్టుబడి పనిచేస్తామని తెలిపారు.

# మర్రిగూడలో రోడ్డు భద్రతా అవగాహన సదస్సు

**మర్రిగూడ, ఏప్రిల్ 13 (నేటి దర్శిని):** రాంరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో రోడ్డు భద్రతపై గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారుఈ సందర్భంగా ఎస్సై మునగాల కృష్ణారెడ్డి మాట్లాడుతూ, వాహనాలు నడుపుతున్నప్పుడు జాగ్రత్తలు పాటించాలని, యువత మత్తు పదార్థాలకు బానిసై ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టుకోవద్దని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా నిబంధనలు తప్పక పాటించాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం గ్రామస్తుల చేత రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లపంగి నరసింహ, కార్యదర్శి నజీరా, గ్రామస్థులు పాల్గొన్నారు.



# వున్నం శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శించిన నల్లమోతు సిద్ధార్థ

**నిడమనూరు, ఏప్రిల్ 13 (నేటి దర్శిని):** నిడమనూరు మండల కేంద్రంలో గుండెపోటుతో ఇటీవల మృతి చెందిన వున్నం శ్రీనివాసరావు కుటుంబాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ పరామర్శించారు. శ్రీనివాసరావు నివాసానికి చేరుకున్న సిద్ధార్థ, కుటుంబ సభ్యులను ప్రత్యక్షంగా కలిసి ఓదార్చి తన సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా సిద్ధార్థ మాట్లాడుతూ, శ్రీనివాసరావు మరణం ఆ కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కష్టకాలంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక నాయకులు వున్నం వెంకటేశ్వర్లు, వున్నం భాస్కర్, వున్నం శ్రీధర్, వున్నం ఈశ్వర్ ప్రసాద్, వున్నం శ్రీనివాస్, కుటుంబ సభ్యులు వున్నం మట్టయ్య, దుష్యంత్ తదితరులు పాల్గొన్నారు.

# యోగ ఆరోగ్యానికి ఎంతో మంచిది: జిల్లా కలెక్టర్



**ఉమ్మడి వరంగల్, ఏప్రిల్ 13(నేటి దర్శిని బ్యూరో):** జీవితంలో ప్రతినిత్యం యోగా చేయడం ఆరోగ్యానికి ఎంతో మంచిదని, ప్రతి ఒక్కరు యోగాని అలవాటు చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని యోగా చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యోగా కార్యక్రమాల ద్వారా ప్రజలకు యోగ ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# నాయకుని తండాలో ఎచ్.పి.వి. వ్యాక్సిన్‌పై అవగాహన కార్యక్రమం

● గర్భాశయ క్యాన్సర్ నివారణకు టీకా అవసరం: మునినాయక్



**తిరుమలగిరి సాగర్, ఏప్రిల్ 13 (నేటి దర్శిని):** తిరుమలగిరి సాగర్ మండలం నాయకుని తండాలో ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో హెచ్ పి వి వ్యాక్సిన్ మరియు గర్భాశయ క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.
ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల నాయకుడు మేరావత్ మునినాయక్ మాట్లాడుతూ, 13 నుంచి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలు గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం హెచ్పివి వ్యాక్సిన్ తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. అలాగే గర్భిణులు మరియు బాలింతలు ఆరోగ్య పరిరక్షణ కోసం 280 రోజుల్లో 360 కాల్షియం మాత్రలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు చేయించుకోవడం ద్వారా అనవసర ఖర్చులను తగ్గించుకోవచ్చని, మెరుగైన వైద్య సేవలు పొందవచ్చని ఆయన పేర్కొన్నారు. వడదెబ్బల నివారణ కోసం కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్టెఫి, ఏఎన్ఎం ప్రమీల, ఆశా వర్కర్ విజయ, అంగన్‌వాడీ టీచర్ విజయ, నాట్కో వాలంటీర్ నాగేశ్వరి, గర్భిణులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు

# ఒకే మొబైల్ నెంబర్‌తోనే పథకాల లబ్ధి

● ఏవో శ్రవణ్ కుమారి



**చింతపల్లి, ఏప్రిల్ 13 నేటి దర్శిని ప్రతినిధి :** ప్రభుత్వం అందిస్తున్న పథకాల ప్రయోజనాలు సులభంగా పొందేందుకు రైతులు ఒకే మొబైల్ నెంబర్‌ను అన్ని విభాగాల్లో నమోదు చేసుకోవాలని చింతపల్లి మండల వ్యవసాయ అధికారి శ్రావణి కుమారి సూచించారు. రైతు భరోసా, ఫార్మర్స్ రిజిస్ట్రీ, ఎరువుల బుకింగ్ యాప్‌లలో ఒకే నెంబర్ ఉండటం వల్ల ఎలాంటి సాంకేతిక ఇబ్బందులు లేకుండా సేవలు పొందవచ్చని తెలిపారు. వేర్వేరు నెంబర్లు ఉన్నట్లయితే ఎరువుల బుకింగ్ సమయంలో సమస్యలు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. పాత నెంబర్ అందుబాటులో లేకపోయినా లేదా భిన్నంగా ఉన్నా వెంటనే ఏఈఓలను సంప్రదించి వివరాలు సరిచేసుకోవాలని రైతులకు సూచించారు. దీంతో ప్రభుత్వ పథకాల లబ్ధి నేరుగా, వేగంగా అందుతుందని ఆమె తెలిపారు.

# అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత కార్యక్రమాలతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికకు శ్రీకారం






● గ్రామ స్థాయిలో డ్రైవింగ్ లైసెన్స్ లేని అర్హులైన వ్యక్తులను గుర్తించి, వారికి డ్రైవింగ్ లైసెన్స్
● జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపిఎస్




**మిడ్జిల్, ఏప్రిల్ 13, (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో):** ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా, జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతపై అవగాహన పెంపు లక్ష్యంగా వివిధ గ్రామాలలో గ్రామ సభలు, రోడ్డు భద్రత కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోంది. ఈ కార్యక్రమాల, నవాబుపేట మండలం రుద్రారం గ్రామంలో నిర్వహించిన "అరైవ్ అలైవ్" రోడ్డు సేఫ్టీ అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపిఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించడం, ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపు చేయడం "అరైవ్ అలైవ్" కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామ స్థాయిలో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత కమిటీలు స్థానిక సమస్యలను గుర్తించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటాయని పేర్కొన్నారు. ప్రజల సురక్షిత ప్రయాణం కోసం జిల్లా పోలీసు శాఖ నిరంతరం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణపై వివరిస్తూ, ప్రతి ప్రమాదం ఒక కుటుంబానికి తిరిగిరాని నష్టం కలిగిస్తుందని, అందువల్ల ప్రతి వాహనదారుడు బాధ్యతతో ట్రాఫిక్ నియమాలను పాటించాల్సిన అవసరం ఉందని సూచించారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ విధానాలపై అవగాహన కల్పిస్తూ, ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని వివరించారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, నిర్దేశిత వేగ పరిమితులను పాటించాలని, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ వినియోగాన్ని తప్పనిసరి చేయాలని సూచించారు. పాదచారులకు రహదారులపై ప్రాధాన్యత ఇవ్వడం, ట్రాఫిక్ సంకేతాలను కచ్చితంగా పాటించడం అవసరమని తెలిపారు. ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో వెంటనే స్పందించి, గాయపడిన వారికి ప్రథమ చికిత్స అందిస్తూ సమీప ఆసుపత్రికి తరలించేలా సహకరించాలని యువతకు పిలుపునిచ్చారు. అదనంగా, గ్రామాల్లో ప్రమాదాలకు గురయ్యే ప్రదేశాలను గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, పాఠశాల స్థాయిలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, యువతను వాలంటీర్‌గా భాగస్వామ్యం చేయడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. రాత్రి సమయంలో రిఫ్లెక్టివ్ స్టికర్లు వినియోగం, ట్రాక్టర్లు మరియు వ్యవసాయ వాహనాలపై సురక్షిత చర్యలు పాటించడం వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు.
"గ్రామ స్థాయిలో డ్రైవింగ్ లైసెన్స్ లేని అర్హులైన వ్యక్తులను గుర్తించి, వారికి డ్రైవింగ్ లైసెన్స్ పొందేందుకు అవసరమైన సహాయం మరియు మార్గదర్శకత్వం అందించబడుతుందని జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకి, ఐపిఎస్ గారు తెలిపారు."
కార్యక్రమం ముగింపులో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించడంతో పాటు, రోడ్డు భద్రత పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో R&B అధికారి సంధ్య, ఋూ రఘు కుమార్, ౼జ డిపో మేనేజర్ అశోక్, మండల ఆరోగ్య అధికారి శ్రావణ్, ఎస్సై విక్రమ్, రుద్రారం సర్పంచ్ రవి, కోరుకొండ సర్పంచ్ సంతోషి మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని"వాక్ ఫర్ ఈక్విటీ విజ్ఞాన యాత్ర": ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు

● అంబేద్కర్ రాజ్యాంగం సమానత్వం, న్యాయం, హక్కులకు ప్రతీకగా నిలుస్తుంది
● పార్టీలు, కులాలకు అతీతంగా ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపు
● యువత, విద్యార్థులు, మేధావులు అధిక సంఖ్యలో హాజరు కావాలని విజ్ఞప్తి
● ప్రపంచవ్యాప్తంగా అంబేద్కర్ కు పెరుగుతున్న గౌరవాన్ని ప్రశంసించారు



**ఉమ్మడి వరంగల్, ఏప్రిల్ 13(నేటి దర్శిని బ్యూరో):** భారత రాజ్యాంగ రూపకర్త, సామాజిక న్యాయ సాధకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని హన్మకొండ జిల్లా కేంద్రంలో "వాక్ ఫర్ ఈక్విటీ విజ్ఞాన యాత్ర"ను మంగళవారం ఘనంగా నిర్వహించనున్నట్లు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు తెలిపారు.
ఈ సందర్భంగా హన్మకొండ సుబేదారిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే నాగరాజు పాల్గొని మాట్లాడుతూ అంబేద్కర్ భారతదేశానికి అందించిన రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య పత్రాలలో ఒకటిగా నిలిచిందని పేర్కొన్నారు. సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అనే మూల విలువలపై నిర్మితమైన రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కులను కల్పించిందని, అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ కృషి అపారమని అన్నారు. ఆయన ఆలోచనలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న "వాక్ ఫర్ ఈక్విటీ విజ్ఞాన యాత్ర" హనుమకొండలో నాలుగవ సంవత్సరంలోకి అడుగుపెడుతోందని, ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా భారీ స్థాయిలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. తొలుత హసన్పర్తి టౌన్ నుంచి జంక్షన్ వరకు భారీ బైక్ ర్యాలీగా యువత తో కలిసి కేయూసి జంక్షన్ నుంచి ప్రారంభమై నగరంలోని ప్రధాన మార్గాల గుండా అంబేద్కర్ సెంటర్ వరకు పాదయాత్రగా కొనసాగుతుందని వివరించారు. సమాజంలో సమానత్వం, సౌభ్రాతృత్వం, రాజ్యాంగ విలువలపై అవగాహన పెంపొందించడం ఈ యాత్ర ప్రధాన ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు. కుల, మత, రాజకీయ భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు, మేధావులు ముందుకు వచ్చి అంబేద్కర్ ఆలోచనలను సమాజంలో విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా అంబేద్కర్ ను ఒక గొప్ప మేధావిగా గుర్తిస్తున్నారని, అనేక విశ్వవిద్యాలయాల్లో ఆయన విగ్రహాలను ఏర్పాటు చేయడం గర్వకారణమని తెలిపారు. అదే సమయంలో దేశవ్యాప్తంగా దళితులపై జరుగుతున్న అన్యాయాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, రాష్ట్ర ప్రభుత్వం దళితుల సంక్షేమం కోసం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని వెల్లడించారు. ఈ విజ్ఞాన యాత్రలో ముఖ్య అతిథులుగా మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి , అడ్లూరి లక్ష్మణ్ , మానకొండూరు ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర చైర్మన్ కవంపల్లి సత్యనారాయణ,
ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం తదితర ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో కూడా చైర్మన్, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇనుగాల వెంకట్రామి రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణ సమయంలో హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరి

## సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి


**చింతపల్లి ఏప్రిల్ 13 నేటి దర్శిని ప్రతినిధి :** చింతపల్లి మండల ప్రాంత ప్రజలు ప్రతి ఒక్కరు వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని తీదేడు గ్రామ సర్పంచ్, గ్రామ భద్రత కమిటీ చైర్మన్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి సూచించారు. సోమవారం తీదేడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ భద్రత కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు భద్రత ప్రమాణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని కోరారు. గ్రామంలో ఉన్న రోడ్ల సమస్యల పరిష్కారానికి ప్రజలు సహకరించాలని



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్, వార్డు సభ్యులు మాదగోని కృష్ణ గౌడ్, సందె లక్ష్మయ్య, మర్ల యాదగిరి, గ్రామ పోలీస్ అధికారి విజయ్, టీచర్ శ్రీరాములు, ఆశావర్కర్ గంటెల భాగ్యమ్మ, ఆర్.యం.పి డాక్టర్ సందె శ్రీశైలం, గ్రామ పెద్దలు మర్రు రామారావు, తిరుమణి పాపయ్య, సిమర్ల శ్రీను యాదవ్, దాసరి ముత్తయ్య, రెడ్డి పరమేష్, ఇడమోని శ్రీను, వీరమల్ల వెంకటయ్య, వలమోని వెంకటయ్య, వలమోని యాదగిరి, శివర్ల రమేష్, శివర్ల రాములు, గుణమోని శ్రీను, పంబాల చెన్నయ్య, సందె దేవయ్య, శివర్ల నర్సింహా, బొడ్డు నర్సింహా, రాశిక మల్లయ్య, జక్కుల రాములు, వలమోని నర్సింహా, రాశిక రాములు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఐటీసీ కాంట్రాక్ట్ కార్మికుల దీక్ష 19వ రోజుకు..






- ఎండలో ఎగిసిపడుతున్న ఆగ్రహం
- రోజురోజుకు పెరుగుతున్న మద్దతు... దీక్ష శిబిరం వద్దకు బీఆర్ఎస్ నేతలు
- యాజమాన్యం వెంటనే చర్చలు జరపాలి.. లేదంటే సమ్మె తప్పదని హెచ్చరిక

**సారపాక, ఏప్రిల్ 13 (నేటి దర్శిని):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాకలో ఐటీసీ కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష 19వ రోజుకు చేరుకుంది. మండుతున్న ఎండను తట్టుకుని కార్మికులు తమ హక్కుల సాధన కోసం నిరంతరం దీక్ష కొనసాగిస్తుండగా, వారికి వివిధ వర్గాల నుంచి మద్దతు వెల్లువెత్తుతోంది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, బీఆర్ఎస్ స్టేట్ యూత్ నాయకులు పురుషోత్తం యాదవ్, బీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు సానికొమ్ము శంకర్ రెడ్డి దీక్ష శిబిరాన్ని సందర్శించి కార్మికులకు సంఘీభావం తెలిపారు.

**న్యాయమైన డిమాండ్లపై స్పందించాలి**

కార్మికులు 19 రోజులుగా ఎండలో నిరాహార దీక్షలు చేస్తున్నా యాజమాన్యం స్పందించకపోవడం సరికాదని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ కార్మికుల డిమాండ్లు న్యాయమైనవేనని, వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

**చర్చలు లేకపోతే సమ్మె..**

కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీతో యాజమాన్యం తక్షణమే చర్చలు జరపాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ కార్మికులతో కలిసి సమ్మెకు దిగుతుందని స్పష్టం చేశారు.

**నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమణ**

అనంతరం సోమవారం దీక్షలో పాల్గొన్న కార్మికులకు నిమ్మరసం అందించి దీక్షను విరమింపజేశారు.

ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కో-కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి, ఆకినీ సర్వేశ్వరరావు, సభ్యులు మర్రి వెంకట్ రెడ్డి, సారపాక టౌన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొనకంచి శ్రీను, బీఆర్టీయూ నాయకులు కోమటిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, గోపాల్, సాయి తదితరులు, బీఆర్ఎస్ మండల నాయకులు, ఐటీసీ కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

**ముఖ్యాంశం:**

19 రోజులుగా కొనసాగుతున్న ఈ దీక్షతో కార్మిక ఉద్యమం కీలక దశకు చేరుకుంది. యాజమాన్యం స్పందనపై ఇప్పుడు పరిస్థితి ఆధారపడి ఉంది.

# 14వ వేతన ఒప్పందం జాప్యం: జేసీఎల్ వరంగల్‌కు ఐఎన్‌టీయూసీ మిత్రపక్షాల వినతి

- 6 నెలలుగా కొనసాగుతున్న చర్చలు - పరిష్కారం శూన్యం
- కార్మికుల హక్కులు భంగం చెందుతున్నాయని ఆవేదన



**బూర్గంపహాడ్, ఏప్రిల్ 13 (నేటి దర్శిని):** బూర్గంపహాడ్ మండలం సారపాకలోని ఐటీసీ కర్మాగారంలో జరుగుతున్న 14వ వేతన ఒప్పందం జాప్యంపై ఐఎన్‌టీయూసీ మిత్రపక్షాల ఆధ్వర్యంలో జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ (జేసీఎల్) వరంగల్ కార్యాలయంలో సూపరింటెండెంట్ గౌతమికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ మిత్రపక్షాల ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి మాట్లాడుతూ, పరిశ్రమలో గుర్తింపు సంఘం మరియు యాజమాన్యం నిర్లక్ష్య ధోరణి కారణంగా కార్మికుల హక్కులు తీవ్రంగా భంగం చెందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఆరు నెలలుగా 14వ వేతన ఒప్పందంపై చర్చలు జరుగుతున్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమన్నారు.

పరిశ్రమ ఉత్పత్తి గతంలో సంవత్సరానికి 70 వేల టన్నుల నుంచి ప్రస్తుతం 8 లక్షల టన్నులకు పెరిగినా, కార్మికుల జీవన ప్రమాణాలు మాత్రం ఏమాత్రం మెరుగుపడలేదని పేర్కొన్నారు. ఉత్పత్తి పెరుగుదల వల్ల సంస్థకు లాభాలు పెరుగుతున్నప్పటికీ, ఆ లాభాలు కార్మికులకు అందడం లేదని విమర్శించారు. గత ఎన్నికల్లో గుర్తింపు సంఘం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ముఖ్యంగా ప్రతి కార్మికునికి నెలకు రూ.22,000 వేతన పెంపు, 100 శాతం అన్‌లిమిటెడ్ మెడికల్ సౌకర్యం, రూ.12 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్, పరిశ్రమ 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా 10 గ్రాముల బంగారు నాణెం, శ్రీరామనవమి పండుగకు చెల్లింపు సెలవు, విడిఏ పాయింటుకు రూ.6 పెంపు, మ్యాన్‌పవర్ తగ్గించకుండా నియామకాలు చేపట్టడం వంటి హామీలు ఇప్పటివరకు అమలు కాలేదని తెలిపారు. ప్రస్తుతం యాజమాన్యం నష్టాలు వస్తున్నాయనే కారణాలు చూపుతూ వేతన ఒప్పందాన్ని ఆలస్యం చేస్తోందని, ఇది కార్మికులను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని అన్నారు. అంతేకాకుండా, 18 నెలల క్రితం ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్‌ను ఇప్పటికీ అమలు చేయకపోవడం వల్ల కాంట్రాక్ట్ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే కాంట్రాక్ట్ కార్మికులు సమ్మె నోటీసులు ఇచ్చి, రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారని తెలిపారు. పరిస్థితులు ఇలాగే కొనసాగితే ఎప్పుడైనా సమ్మెకు దిగే అవకాశముందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో సమస్యను అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని తక్షణమే జోక్యం చేసుకుని వేతన ఒప్పందాన్ని త్వరగా పూర్తి చేయడంతో పాటు పారిశ్రామిక శాంతి భద్రతలను కాపాడాలని జేసీఎల్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ మిత్రపక్షాల నాయకులు వినోద్, సలీం, పోతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సాయిరాం, కూచిపూడి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# 100 పడకల హాస్పిటల్ కోసం కేటాయించిన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే నాగరాజు

- హాస్పిటల్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యేలా చర్యలు వేగవంతం చేస్తాం



**ఉమ్మడి వరంగల్, ఏప్రిల్ 13(నేటి దర్శిని బ్యూరో):** ప్రభుత్వం ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామీణ ప్రాంతాల్లో ఆధునిక వైద్య సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ అన్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణంలో నిర్మించనున్న 100 పడకల హాస్పిటల్‌కు కేటాయించిన దేవాదాయ శాఖ భూమిని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే వీలైనంత త్వరగా భూమికి బౌండరీలు ఏర్పాటు చేయాలని సంబంధిత రెవెన్యూ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ వర్ధన్నపేట ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో 100 పడకల ఆధునిక హాస్పిటల్ నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. పట్టణ ప్రజలకు సమీపంలోనే అన్ని సౌకర్యాలతో కూడిన ఆసుపత్రి అందుబాటులోకి వస్తే పేద ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని అన్నారు. ఈ హాస్పిటల్ నిర్మాణం ద్వారా వర్ధన్నపేట నియోజకవర్గంలోని వేలాది మంది ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు లభిస్తాయని, అత్యవసర పరిస్థితుల్లో వేగంగా చికిత్స అందేలా అన్ని ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. దేవాదాయ శాఖ భూమిని హాస్పిటల్ నిర్మాణానికి కేటాయించినందుకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలోనే హాస్పిటల్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యేలా అవసరమైన చర్యలు వేగవంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్ శిభారాణి రాజేందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యం, కౌన్సిలర్లు పాపారావు, కమిలిఖీమానాయక్, దేవేందర్, వాణి కుమారస్వామి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు తుల్లా రవి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోశాల వెంకన్న, నాయకులు రామకృష్ణ, మహేందర్, కుమారస్వామి పాల్గొన్నారు.

# సమ్మె చేస్తున్న విద్యుత్ ఆర్టిసన్స్‌ను చర్చలకు పిలవాలి



**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 13 నేటి దర్శిని ప్రతినిధి :** సమ్మె చేస్తున్న విద్యుత్ ఆర్టిసన్స్‌ను వెంటనే చర్చలకు పిలిచి సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం వద్ద ఐక్య జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఆరవ రోజు సమ్మెలో పాల్గొని ఆయన సంగీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఆర్టిసన్స్ ఆరు రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం చర్చలకు పిలవకపోవడం బాధాకరమన్నారు. విద్యుత్ సంస్థలో 22 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న ఆర్టిసన్స్‌కు అర్హతల మేరకు కన్వర్షన్ కల్పించాలని, ఉద్యోగ భద్రత ఇవ్వాలని కోరారు. డిప్లొమా అర్హత ఉన్న వారికి సబ్ ఇంజినీర్లుగా, ఇతరులకు జూనియర్ లైన్ మెన్, జూనియర్ అసిస్టెంట్లుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. తక్కువ వేతనాలతో జీవనం సాగిస్తున్న కార్మికులకు ప్రభుత్వ పరంగా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రభుత్వం వెంటనే కార్మికులను చర్చలకు పిలిచి సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు హథీరాం నాయక్, రామచంద్ర, దాసరి యాదయ్య, ఎం రమేష్ రెడ్డి, కే కృష్ణ, ఎస్ రవి, జనార్ధన్ గౌడ్, హరినాయక్, కే పాపయ్య వెంకట్ రెడ్డి, జె వెంకన్న, ఇంద్రారెడ్డి, పి యాదయ్య, సలీం తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండకు త్వరలో జనసేన ఇంచార్జ్ శంకర్ గౌడ్



**దేవరకొండ, ఏప్రిల్ 13 నేటి దర్శిని ప్రతినిధి :** తెలంగాణ జనసేన పార్టీ ఇంచార్జ్ నేమురి శంకర్ గౌడ్ అతి త్వరలో దేవరకొండకు రానున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. దేవరకొండ పట్టణంలో జనసేన పార్టీ ముఖ్య నాయకులు కొర్ర చందు నాయక్, కొత్తగూళ్ల నరేష్, ఉపేందర్ కలిసి శంకర్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దేవరకొండలో ఉన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. సంతలో జరుగుతున్న అవినీతి, రైతులకు సరైన సదుపాయాలు లేకుండా వేలం ప్రక్రియలు నిర్వహించడం, గాజీనగర్ క్రషర్ మిల్లుల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ప్రభుత్వ భూముల కబ్జాలు, ఇసుక దందా వంటి సమస్యలను వివరించారు. ఈ సమస్యలపై స్పందించిన శంకర్ గౌడ్, ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని, త్వరలో దేవరకొండకు వచ్చి ప్రజల తరపున పోరాటం చేస్తామని హామీ ఇచ్చినట్లు చందు నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంచినీటి కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి: ఎమ్మెల్యే బాలు నాయక్





**దేవరకొండ, ఏప్రిల్ 13 నేటి దర్శిని ప్రతినిధి :** గ్రామాల్లో మంచినీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అధికారులకు సూచించారు. ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సర్పంచులు గ్రామాల్లో పర్యటించి ప్రజల అవసరాలను గుర్తించి, పంచాయతీ బడ్జెట్‌కు అనుగుణంగా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని ఆదేశించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి గ్రామంలో తాగునీటి సమస్యలు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన 15 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. సమావేశంలో ఎంపీడీఓ పార్వతి, తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, సర్పంచులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మిల్లుల వద్ద ధాన్యంలో తేమ ఉందని తిరస్కరణకు అవకాశం ఉండకూడదు: ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

- అధికారులు, మిల్లుల యాజమాన్యంతో చర్చించి సమస్యల పరిష్కారంకు కృషి చేస్తాను
- అకాల వర్షాలపై రైతులు అప్రమత్తంగా ఉండాలి
- రైతుల ఖాతాల్లో సమయానికి డబ్బులు జమా అయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ
- కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు
- బచ్చన్నపేట మండలంలో గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే



**ఉమ్మడి వరంగల్, ఏప్రిల్ 13 (నేటి దర్శిని బ్యూరో):** ఉమ్మడి వరంగల్ జిల్లాజనగామ నియోజకవర్గం బచ్చన్నపేట మండలంలోని చిన్న రాంచర్ల, కొడవటూరు, నక్కవని గూడెం, రామ చంద్రపురం, కొన్నె, పడమటి కేశవపూర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడే కోతలు ప్రారంభమయ్యాయని,కొనుగోలు కేంద్రాల్లో 17 శాతం తేమ ప్రమాణాలతో వరి ధాన్యాన్ని స్వీకరిస్తామని, ఒక సారి కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించిన తర్వాత అక్కడ తిరస్కరించే పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేశారు. ఇక్కడ నాణ్యతను పరిశీలించి ధాన్యం తీసుకుంటే, మిల్లుల వద్ద తేమ ఉందంటూ తిరస్క రించడం ఇలాంటి సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సమస్యలు వస్తే తక్షణమే అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని, మిల్లుల యాజమాన్యంతో కూడా చర్చించి సక్రమంగా ధాన్యం దిగుమతి జరిగేలా చూస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన విద్యుత్ సదుపాయం కల్పించేందుకు సర్పంచులతో మాట్లాడి తగిన ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. అకాల వర్షాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం రైతులకు సరైన సమయంలో డబ్బులు జమా అయ్యేలా నేను అండగా ఉంటాను. కొనుగోలు కేంద్రాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు.

## మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోట కల్పించాలి



**దేవరకొండ, ఏప్రిల్ 13 నేటి దర్శిని ప్రతినిధి :** చట్టసభల్లో మహిళా బిల్లుతో పాటు బీసీ మహిళలకు సబ్ కోట రిజర్వేషన్లు అమలు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి మహిళలకు పూర్తి న్యాయం జరగలేదన్నారు. మహిళలు సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో ఎదగాలంటే చట్టసభల్లో తగిన రిజర్వేషన్లు అవసరమని పేర్కొన్నారు. పార్లమెంటులో ఆమోదమైన మహిళా బిల్లుతో పాటు బీసీ మహిళలకు సబ్ కోట కల్పిస్తేనే నిజమైన సమానత్వం సాధ్యమవుతుందని తెలిపారు.

మహిళలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో చేరిపెల్లి జయలక్ష్మి, ముత్తమ్మ, వనం చంద్రకళ, శారద, భీమగాని శివ గౌడ్, శివ మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ పోరాటాలకు విరాళాలు ఇవ్వాలి: ఉజ్జిని యాదగిరిరావు





**చింతపల్లి ఏప్రిల్ 13 నేటి దర్శిని ప్రతినిధి :** చింతపల్లి మండలం లో సీపీఐ పార్టీ చేపడుతున్న ప్రజా ఉద్యమాలు, పోరాటాలకు ప్రజలు విరాళాల రూపంలో చేయూతనందించాలని మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు పిలుపునిచ్చారు. ఇంటింటికి సీపీఐ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఘడియ గౌరారం గ్రామంలో విరాళాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ పోరాటంలో వేలాది మంది త్యాగాలతో పేదలకు భూమి పంపిణీ చేసిన ఘన చరిత్ర సీపీఐదని పేర్కొన్నారు. మండల సహాయ కార్యదర్శి ఉజ్జిని అంజల్ రావు మాట్లాడుతూ, గ్రామాల వారీగా ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామని తెలిపారు. పెండింగ్ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేసి సాగు, త్రాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పెన్షన్లు పెంచాలని, నక్కలగండి సొరంగ మార్గం పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు, గ్రామ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## రహదారి నిబంధనలు పాటించండి ప్రాణాలు కాపాడుకోండి: సీఐ ప్రసాద్

- జాగ్రత్తగా నడపండి-సురక్షితంగా చేరండి: పోలీసుల సందేశం
- హెల్మెట్ లేకుండా ప్రయాణం ప్రమాదం అతివేగం ప్రాణాలకు ముప్పు-అవగాహన కల్పించిన పోలీసులు
- రూల్స్ పాటిస్తేనే సేఫ్ లైఫ్ -'అరైవ్ అలైవ్' సందేశం




**నందిగామ, ఏప్రిల్ 13: నేటి దర్శిని ప్రతినిధి** ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలు తప్పనిసరిగా పాటించి తమ ప్రాణాలను కాపాడుకోవాలని నందిగామ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ సూచించారు. సోమవారం చేగూర్ గ్రామంలో సర్పంచ్ మంకాల శ్రీశైలం ఆధ్వర్యంలో 'అరైవ్ అలైవ్' పేరుతో రహదారి భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐ ప్రసాద్ ప్రజలకు ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా వాటిని నివారించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో నందిగామ మండల విద్యాధికారి రాజిరెడ్డి, సబ్ ఇన్‌స్పెక్టర్ దేవరాజ్, వెంకమ్మగూడ సర్పంచ్ గొర్లపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు. అలాగే చేగూర్ ఉప సర్పంచ్ ఆవుల శివశంకర్, పంచాయతీ కార్యదర్శి వీణ, స్థానిక నాయకులు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా రహదారి భద్రతపై ఏర్పాటు చేసిన బ్యానర్లు, ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. చివరగా గ్రామ ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని హామీ ఇచ్చారు.

## వి.బి.జీ రాంజీ బిల్లు రద్దు చేయాలి: నారి ఐలయ్య



**చింతపల్లి, ఏప్రిల్ 13 నేటి దర్శిని ప్రతినిధి :** ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే చర్యలలో భాగంగా తీసుకొచ్చిన వి.బి.జీ రాంజీ బిల్లును వెంటనే రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య డిమాండ్ చేశారు. సోమవారం కురంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ, కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి పలు ఆంక్షలు విధిస్తోందని ఆరోపించారు. రోజుకు రెండుసార్లు ఫోటోలు తీసే విధానం కార్మికులకు ఇబ్బందికరంగా మారిందన్నారు. దేశవ్యాప్తంగా కార్మికుల పోరాటాల ఫలితంగా సాధించిన ఉపాధి హామీ చట్టాన్ని కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. పనిదినాలను 200 రోజులకు పెంచి, రోజువారీ కూలిని ?800కి పెంచాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పనుల కొరతతో పేదలు వలసలు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని, వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హెల్మెట్-సీట్‌బెల్ట్ తప్పనిసరి.. రోడ్డు భద్రతపై గ్రామ సభ





**చింతపల్లి ఏప్రిల్ 13 నేటి దర్శిని ప్రతినిధి :** చింతపల్లి మండలం నసర్లపల్లి గ్రామంలో ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నసర్లపల్లి గ్రామపంచాయతీలో రోడ్డు భద్రతపై అవగాహన గ్రామ సభ నిర్వహించారు. సర్పంచ్ పంబలి మాలతి వెంకటయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామ స్థాయిలో 9 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు. వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడంతోనే ప్రమాదాలను తగ్గించవచ్చని పేర్కొన్నారు. అదేవిధంగా తెరిచి ఉన్న బావులను మూయించడం, రోడ్లపై పొదలను తొలగించడం వంటి చర్యల ద్వారా గ్రామంలో భద్రతను పెంపొందించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజు, ఎస్ఐ రామూర్తి, పంచాయతీ కార్యదర్శి వినోద్ రెడ్డి, ఉప సర్పంచ్ వడ్లకొండ నర్సింహా, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు

## చింతలకుంట డివైడర్ వెడల్పు తగ్గింపు పనులపై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పరిశీలన

- ట్రాఫిక్ సమస్యల నివారణకు చింతలకుంటలో డివైడర్ మార్పులు



**ఎల్.బి.నగర్,ఏప్రిల్ 13 (నేటి దర్శిని):** చింతలకుంట బస్ స్టాప్ వద్ద ఉన్న డివైడర్ వెడల్పు తగ్గింపు పనులను ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ట్రాఫిక్ అధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో పైలట్ ప్రాజెక్టు కింద చింతలకుంట వద్ద డివైడర్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. అయితే ఆ డివైడర్ దాదాపు 10 నుంచి 12 అడుగుల వెడల్పుతో ఉండడం వల్ల ట్రాఫిక్ రాకపోకలకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని డివైడర్ వెడల్పు తగ్గించాలని అధికారులకు సూచించారు. ఈ మార్పు ద్వారా ట్రాఫిక్ సమస్యలు కొంతవరకు తగ్గడంతో పాటు, సర్వీస్ రోడ్లపై ప్రయాణం సులభతరం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ అధికారులు మాట్లాడుతూ, అవసరమైన మేరకు డివైడర్ వెడల్పు తగ్గించే విధంగా ప్రణాళిక సిద్ధం చేసి, త్వరలోనే అమలు చేస్తామని తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ నవీన్ రెడ్డి, సీఐ వెంకటేశ్వర్లు, యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి, ఎల్.బి.నగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రవిముదిరాజ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# రణబాలి సెట్స్‌లోకి అడుగుపెట్టిన విజయ్ దేవరకొండ, రష్మిక

'రణబాలి' చిత్రంతో జంటగా ప్రేక్షకుల్ని అలరించనున్నారు విజయ్ దేవరకొండ – రష్మిక. వీళ్లిద్దరూ కలిసి నటిస్తున్న ఈ సినిమాని రాహుల్ సంకృత్యాన్ తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా కోసం విజయ్ – రష్మిక తిరిగి సెట్‌లోకి అడుగు పెట్టారు. ఈ ఇద్దరూ వైవాహిక బంధంలోకి అడుగు పెట్టాక కలిసి సెట్‌లోకి రావడం ఇదే తొలిసారి కావడంతో చిత్ర బృందం వారికి స్వాగతం పలికి.. కేక్ కట్ చేయించింది. 1854 – 1978 మధ్య బ్రిటిష్ పాలనా కాలంలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని ముస్తాబు చేస్తున్నారు. విజయ్ దీంట్లో టైటిల్ పాత్ర పోషిస్తుండగా.. ఆయన భార్య జయమ్మ పాత్రలో రష్మిక నటిస్తోంది. ఈ సినిమా సెప్టెంబరు 11న థియేటర్లలోకి రానుంది. ఈ చిత్రానికి సంగీతం: అజయ్ – అతుల్, ఛాయాగ్రహణం: నీరవ్ షా.



## చీరలో మెరిసిపోతున్న అందాల ఐశ్వర్య రాజేష్

# కండలు పెంచి.. కొత్త లుక్‌లో ఎన్టీఆర్

### డ్రాగన్ కోసం ఎన్టీఆర్ కసరత్తులు



జూనియర్ ఎన్టీఆర్ , స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న డ్రాగన్‌పై అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ న్యూ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ అభిమానుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది. తాజాగా బయటకు వచ్చిన లుక్‌లో ఎన్టీఆర్ కండలు తిరిగిన దేహంతో, బీస్ట్ మోడ్‌లో కనిపిస్తున్నారు. సన్నని నడుముతో క్లాసిక్ బ్యాక్ డబుల్ బైసెప్స్ పోజ్‌లో ఆయన ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పవర్‌ఫుల్ యాక్షన్ పాత్ర కోసం ఎన్టీఆర్ కఠినమైన ట్రైనింగ్, ప్రత్యేక డైట్‌ను ఫాలో అవుతున్నట్లు తెలుస్తోంది. జిమ్‌లో ప్రాక్టీస్ చేస్తున్న ఫోటోను షేర్ చేస్తూ ఇది కష్టపడి తెచ్చుకున్న కండలు..కొన్నవి కావు.. అని ఆయన రాసిన క్యాప్షన్ కూడా వైరల్ అవుతోంది. ఇటీవల ఎన్టీఆర్ లుక్‌పై కొంత అసంతృప్తి ఏర్పడిందని, దాని వలన షూటింగ్ నిలిచిపోయిందంటూ ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. అయితే దీనిపై చిత్ర నిర్మాతలు స్పష్టత ఇచ్చారు. ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదని, ఇది కేవలం రెగ్యులర్ షెడ్యూల్ బ్రేక్ మాత్రమేనని తెలిపారు. ప్రస్తుతం షూటింగ్ అనుకున్న ప్రణాళిక ప్రకారమే కొనసాగుతోందని పేర్కొన్నారు. ఇప్పటికే జోర్డాన్‌లో ఒక షెడ్యూల్ పూర్తయినట్లు సమాచారం. అలాగే హైదరాబాద్ సమీపంలోని శంషాబాద్ ప్రాంతంలో కూడా కీలక సన్నివేశాలు చిత్రీకరించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఎన్టీఆర్‌పై యాక్షన్ సీక్వెన్స్‌లను చిత్రీకరించారని సమాచారం. తదుపరి షెడ్యూల్ కోసం భారీ సెట్స్ నిర్మాణం జరుగుతోంది. ఈ సినిమాలో విలన్ పాత్రపై కూడా ఆసక్తికర చర్చ నడుస్తోంది. తొలుత మలయాళ నటుడు టోవినో థామస్ ఈ పాత్రలో నటిస్తారని ప్రచారం జరిగింది. కానీ డేట్స్ సమస్యల కారణంగా ఆయన ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఈ కీలక పాత్ర కోసం బాలీవుడ్ స్టార్ షాహిద్ కపూర్‌ని సంప్రదించే ఆలోచనలో మేకర్స్ ఉన్నట్లు ఇండస్ట్రీ టాక్ వినిపిస్తోంది. ఈ పీరియాడికల్ యాక్షన్ డ్రామాలో హీరోయిన్‌గా రుక్మిణి వసంత్ నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని అప్‌డేట్స్ త్వరలో రానున్నాయి. జూన్ 25న విడుదల చేయాలనే ప్రణాళికలో ఉన్నట్లు సమాచారం.




# హిట్ లేకున్నా శ్రీనిధికి బంపర్ ఆఫర్స్

సాధారణంగా సినీ పరిశ్రమలో ఒక సినిమా ఫ్లాప్ అయితే, ఆ నటీనటులకు కొత్త అవకాశాలు దక్కడం కష్టం. నిర్మాతలు కొత్త ప్రాజెక్ట్‌ల కోసం ఆలోచించడానికి వెనకాడుతారు. అయితే, బాక్స్ ఆఫీస్ వద్ద బోల్తా పడినప్పటికీ, కొందరు హీరోయిన్లకు మాత్రం అవకాశాలు ఏమాత్రం తగ్గడం లేదు. సక్సెస్ ట్రాక్ లేకపోయినా, స్టార్స్ మరియు డైరెక్టర్స్ వీరిని వరుసగా తమ చిత్రాలలో రిపీట్ చేస్తుండటం ఆసక్తికరంగా మారింది. ఈ జాబితాలో శ్రీనిధి శెట్టి ముందున్నారు. తెలుగులో హిట్ 3 విజయవంతమైన వెంటనే తెలుసు కథాతో ఫ్లాప్ వచ్చినప్పటికీ, ఈమెకు టాలీవుడ్‌లో బంపర్ ఆఫర్లు క్యూ కడుతున్నాయి. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ దర్శకత్వంలో వెంకటేష్ సరసన మెయిన్ హీరోయిన్‌గా అవకాశం దక్కించుకున్నారు.


# బాలయ్య--గోపీచంద్ మలినేని సినిమా సందడి..

### మ్యూజిక్ సిట్టింగ్స్ స్టార్ట్, రామోజీ ఫిల్మ్ సిటీలో భారీ షూట్ ప్లాన్




నటసింహం నందమూరి బాలకృష్ణ మరియు మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని కలయికలో తెరకెక్కుతున్న తాజా చిత్రంపై సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే అనౌన్స్‌మెంట్‌తోనే హైప్ క్రియేట్ చేసిన ఈ ప్రాజెక్ట్ ఇప్పుడు మ్యూజిక్ పనులతో మరో అడుగు వేసింది. ఈ సినిమాకు సంగీత దర్శకుడు ఎస్.ఎస్. థమన్ ఇప్పటికే మ్యూజిక్ సిట్టింగ్స్ ప్రారంభించారు. తాజా సమాచారం ప్రకారం, రెండు ట్యూన్స్‌ను పూర్తిచేసిన థమన్, వాటిలో ఒక సాంగ్‌కి ప్రముఖ లిరిసిస్ట్ అనంత్ శ్రీరామ్ తో పాట రాయించినట్టు తెలుస్తుంది. ఈ సాంగ్‌ను హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో గ్రాండ్‌గా చిత్రీకరించేందుకు ప్లాన్ చేస్తున్నారు.ఈ సాంగ్ షూట్ పూర్తయ్యిన వెంటనే అక్కడే ఒక కీలక యాక్షన్ సీక్వెన్స్‌ను కూడా చిత్రీకరించనున్నట్లు సమాచారం. భారీ సెట్స్, విజువల్ గ్రాండియర్‌తో ఈ సన్నివేశాలు సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. ఈ సినిమాకు సంబంధించిన అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో బాలకృష్ణను ఒక రాజుగా చూపించగా, హీరోయిన్‌గా నయనతార మహారాణి పాత్రలో కనిపించనున్నట్లు సంకేతాలు ఇచ్చారు. దీంతో ఇది ఒక పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్నట్లు స్పష్టమవుతోంది. ఇప్పటికే బాలయ్య--నయనతార కాంబినేషన్ ప్రేక్షకులను పలుమార్లు మెప్పించింది. వీరిద్దరూ కలిసి నటించిన సింహా, శ్రీరామ రాజ్యం, జై సింహా చిత్రాలు మంచి విజయాలను అందుకున్నాయి. ఇప్పుడు మరోసారి ఈ జోడీ తెరపై కనిపించనుండటంతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. ఈ భారీ ప్రాజెక్ట్‌ను నిర్మాత సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో తెరకెక్కుతున్న ఈ చిత్రం కథ, సెట్స్, యాక్షన్ సన్నివేశాలు ప్రత్యేకంగా ఉండబోతున్నాయని టాక్ వినిపిస్తోంది. మొత్తానికి, బాలయ్య--గోపీచంద్ మలినేని కాంబోలో వస్తున్న ఈ పీరియాడిక్ మూవీపై రోజురోజుకూ అంచనాలు పెరుగుతుండగా, త్వరలోనే మరిన్ని అప్‌డేట్స్ రానున్నాయి.

# మనసుకు నచ్చిందే చేస్తున్నానంటున్న తమన్నా



తమన్నా ఇప్పుడేం చేస్తున్నారు? పెద్దగా కనిపించడం లేదే.. అని సౌత్ ఆడియన్స్ అనుకునేలోపు... నేనొచ్చేశా అంటూ స్పెషల్ స్టేట్‌మెంట్స్ తో వార్తల్లో తళుక్కుమంటున్నారు మిల్కీబ్యూటి. సినిమా పతప్ప నాకు వేరే యావ లేదంటున్నారు. కెరీర్‌లో గ్యాప్ వచ్చిన వాళ్లో, కావాలని స్పేస్ తీసుకుని మళ్లీ రీస్టార్ట్ చేసిన వాళ్లో... కెరీర్‌ని మళ్లీ ప్రారంభిస్తున్నట్టుగా ఉంది అని అంటారు. కానీ, ఇప్పుడు ఈ మాటను తమన్నా చెబుతున్నారు. సినిమా కెరీర్ స్టార్ట్ అయిన తర్వాత ఆమె ఇచ్చిన స్టేట్‌మెంట్ ఇన్‌స్టంట్‌గా వైరల్ అవుతోంది. నేను నటించిన సినిమాలన్నీ వరుసగా రిలీజ్ అవుతున్నాయి. ఏ నటికైనా కెరీర్ స్టార్ట్ అయిన 21 ఏళ్ల తర్వాత ఇంత బిజీగా ఉండటం అదృష్టం. నేను ఆ విషయంలో చాలా లక్కీ ఫెలో... దక్షిణాది పరిశ్రమలో నాకు లభిస్తున్న ఆదరణ చూసి ఆనందంగా ఉంది. అందుకే నేను కూడా సరికొత్త కథలకు, ప్రయోగాత్మక చిత్రాలకు నో చెప్పకుండా ఓకే చేస్తున్నా అని అంటున్నారు తమన్నా. ఎప్పటికప్పుడు కెరీర్‌ని షేప్ చేసుకోవడంలో తమన్నా సూపర్ సక్సెస్ అవుతున్నారన్నది క్రిటిక్స్ మాట. తమన్నా చెప్పినట్టే రెండు దశాబ్దాలుగా ఆమెను సౌత్ ఆడియన్సే ఆదరించారు.

Published and Owned By Katta Hima Pavani Published at H.No:4-8-301/34SP, Sathya Nagar Colony, Hayath Nagar, Ranga Reddy, Telangana-501505. Printed at Smilys Online 6-7-48, Vanasthalipuram Shopping Complex, Ranga Reddy District, Telangana-500070, Editor: Katta Hima Pavani, PRGI NO: TGTEL/25/A0471, Phone: 94920 33365